



మత్స్యకారుడు ఇచ్చిన చేపతో...

భారీగా నకిలీ కరెన్సీ స్వాధీనం

- నకిలీ గోల్డ్ కాయిన్స్ కూడా...
- ఆరుగురి అరెస్టు


విలేకరులతో మాట్లాడుతున్న ఏసీపీ సునీల్

ఆనందపురం, మే 2:
ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని భీమిలి క్రాస్ రోడ్డు వద్ద గురువారం నిర్వహించిన వాహన తనిఖీల్లో పోలీసులు భారీగా నకిలీ కరెన్సీ నోట్లను, నకిలీ గోల్డ్ కాయిన్స్ స్వాధీనం చేసుకున్నారు.

ఏసీపీ బి.సునీల్ తెలిపిన వివరాలు ప్రకారం...టాస్క్‌ఫోర్స్ సీఐ మన్మథరావు ఇచ్చిన సమాచారం మేరకు ఆనందపురం సీఐ తిరుపతిరావు సిబ్బందితో కలిసి భీమిలి క్రాస్ రోడ్డు వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో విజయనగరం నుంచి విశాఖపట్నం వస్తున్న కారు డ్రైవర్...క్రాస్ రోడ్డు వద్ద తనిఖీలు చేస్తుండడం చూసి వెనక్కి తిప్పి తప్పించుకోవడానికి యత్నించగా పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. ఆ వెనకాలే అనుమానాస్పదంగా వస్తున్న ఒక స్కూటీ, బైకును కూడా ఆపి విచారించారు. కారులో ఉన్న ముగ్గురితో పాటు స్కూటీ మీద ఉన్న ఒకరిని, బైక్ మీద ఉన్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. కారులో ఉన్న పది లక్షల రూపాయల నకిలీ కరెన్సీ నోట్లు, కాపర్‌తో తయారుచేసిన గోల్డ్ కోటెడ్ బిస్కెట్లు, కాయిన్స్, 22 సెల్‌ఫోన్లు, ఒక ల్యాప్‌టాప్, ఆరు కత్తులు, రెండు రాడ్లు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన జి.హేమచంద్రరావు, జన్న సునీల్, హరి శ్రీను, కునుకు హేమంత్‌కుమార్, మంగలపుది సుబ్బారెడ్డి, ధనాల శ్రీనివాస్ విజయనగరం పట్టణ పరిసర ప్రాంతాలకు చెందిన వారిని, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలన్న ఆలోచనతో అంతా కలిసి పథకం ప్రకారం ఈ పనికి పాల్పడినట్టు ఏసీపీ తెలిపారు. ఫేక్ కరెన్సీ నోట్లను చిల్డ్రన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా అమెజాన్‌లో వారు కొనుగోలు చేసినట్టు చెప్పారు. నకిలీ కరెన్సీని విశాఖలోని సోమేష్ అనే వ్యక్తికి ఇవ్వడానికి తీసుకువెళుతుండగా పట్టుబడ్డారన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

వైసీపీని సముద్రంలో కలిపేయండి

మార్పు కోసం ముందుకురావాలి



- ప్రతి ఒక్కరూ ఓటు వేయాలి
- జనసేన అధినేత పవన్ కల్యాణ్ పిలుపు
- ఎంపీ కుటుంబానికే రక్షణ లేదు
- ఇక ప్రజలకు ఎలా రక్షణ కల్పిస్తారు
- మేమొస్తే శాంతి భద్రతలకు ప్రాధాన్యం ఇస్తాం
- రౌడీలు తోక జాడిస్తే మోకాళ్లు విరగ్గొట్టి జగదాంబ సెంటర్‌లో నిలబెడతాం
- వైసీపీ నేతల భూ కబ్జాలపై ప్రత్యేక కమిషన్‌తో విచారణ
- విశాఖ ప్రజల గుండెల్లో ధైర్యం నింపడానికి వచ్చా
- గూండాలకు భయపడి ఊరు వదిలి వెళ్లొద్దు
- ముస్లింలకు పెన్షన్లు, ఇంటి స్థలాలు, రూ.5 లక్షలు వడ్డీ లేని రుణం ఇస్తాం


సభకు హాజరైన అశేష జనం

విశాఖపట్నం, మే 2 (ఆంధ్రజ్యోతి):
విశాఖ ప్రజలను అనేక విధాలుగా మోసం చేసి, భూములు లాక్కున్న వైసీపీని బంగాళాఖాతంలో కలిపేయాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రాత్రి ఆయన నగరంలోని పూర్ణామార్కెట్ ప్రాంతంలో గల దుర్గాలమ్మ గుడి జంక్షన్‌లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. విశాఖలో ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి వాటాలు వేసుకొని మరీ భూములు ఆక్రమించారని, ఇప్పుడు కొత్తగా తెచ్చిన ల్యాండ్ టైటిల్ చట్టంతో వారు మరింత పెట్రేగిపోతారన్నారు. విశాఖలో సొంత ఎంపీ ఎంవీవీ కుటుంబానికే వైసీపీ ప్రభుత్వం భద్రత కల్పించలేకపోయిందని, ఇక ప్రజలకు ఎలా రక్షణ కల్పిస్తుందని ప్రశ్నించారు.

విశాఖలో కాలుష్యం అధికంగా ఉందని, అటు సముద్ర కాలుష్యం, ఇటు పరిశ్రమల కాలుష్యం ఎక్కువైందని, వాటిపై నియంత్రణ మండలి, కలెక్టర్ చర్యలు తీసుకోవడం లేదని పవన్ కల్యాణ్ మండిపడ్డారు. జీతాలు తీసుకొని పనిచేయని అధికారులను చొక్కా పట్టుకొని ప్రశ్నించాలని సూచించారు. తాను విశాఖలోనే నటనలో ఓనమాలు దిద్దుకున్నానని, ఈ ప్రాంతం అంటే అభిమానమని చెప్పారు. విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో బోట్లు కాలిపోయినప్పుడు ఒక్కొక్కరికి రూ.50 వేలు సాయం చేస్తే, ఆ డబ్బులు తీసుకోవద్దని బాధితులను వైసీపీ నాయకులు బెదిరించారని ఆరోపించారు. చేతనైతే సాయం చేయాలని కానీ ఇలా పేదలను కూడా బెదిరించడం వారికే చెల్లిందన్నారు. చీకటి పడితే మహిళలు ఒంటరిగా వెళ్లలేకపోతున్నారని, వారికి భద్రత లేదని చెప్పారు. కూటమి అధికారంలోకి ... మిగతా 8వ పేజీలో


సభలో ప్రసంగిస్తున్న పవన్‌కల్యాణ్. చిత్రంలో కూటమి ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్, ఎమ్మెల్యే అభ్యర్థులు గణబాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణుకుమార్‌రాజు, వెలగపూడి రామకృష్ణబాబు, క్రికెటర్ అంబటిరాయుడు ఉన్నారు.

అతీగతీ లేని అదానీ డేటా సెంటర్

మధురవాడలో ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసి నేటికి ఏడాది

- రూ.22 వేల కోట్ల పెట్టుబడులు... 40 వేల మందికి ఉద్యోగాలు అంటూ జగన్ ప్రకటనలు
- ప్రాజెక్టు కోసం 270 ఎకరాలు ధారాదత్తం
- ఇప్పటికీ ప్రారంభం కాని పనులు
- కొండపైకి ఎవరూ వెళ్లకుండా అడ్డంగా రాళ్లు

కొండపైకి వెళ్లకుండా అడ్డంగా రాళ్లు పెట్టిన దృశ్యం


(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)
అదానీ గ్రూపు అంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి అమితమైన ప్రేమ. వారు ఏది అడిగినా కాదనకుండా ఇచ్చేస్తారు. గంగవరం పోర్టులో రాష్ట్ర ప్రభుత్వం వాటా 10.4 శాతం ఉండగా, దాని విలువ వేల కోట్ల రూపాయలైనా కేవలం రూ.645 కోట్లకే అప్పగించారు. మంచి లాభాల్లో ఉన్న పోర్టులో వాటాను అమ్మాల్సిన అవసరం లేకపోయినా అదానీ కోరారని ఇచ్చేశారు. అలాగే విశాఖ ఏజెన్సీలో పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ ప్రాజెక్టులను కేటాయించారు. ఇక మధురవాడలో ఏకంగా ఒక కొండ మొత్తం అదానీ గ్రూపునకు కట్టబెట్టారు. అక్కడ 270 ఎకరాలు ఉండగా దఫదఫాలుగా మొత్తం అదానీ పేరిట రిజిస్ట్రేషన్ చేసేశారు. ఎకరా మార్కెట్ విలువ రూ.20 కోట్లు కాగా కేవలం కోటి రూపాయలు చొప్పున మొత్తం 270 ఎకరాలు కట్టబెట్టారు. అంటే రూ.5,400 కోట్ల విలువైన భూమిని రూ.270 కోట్లకే ఇచ్చేశారు. అక్కడ అతి పెద్ద డేటా సెంటర్ నిర్మిస్తారంటూ ఏడాది క్రితం అంటే 2023 మే 3న అట్టహాసంగా శంకుస్థాపన చేశారు. ఆ కొండపై రూ.22 వేల కోట్ల పెట్టుబడులు పెడతారని, ఏడేళ్లలో 40 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారు. అంతేకాకుండా సింగపూర్ నుంచి విశాఖపట్నం వరకు సముద్ర మార్గం గుండా సబ్‌మెరైన్ కేబుల్ వేస్తారని, దీంతో ఇంటర్‌నెట్ వేగం పుంజుకుంటుందని, విశాఖపట్నం ఆకాశంఅంత ఎత్తుకు ఎదిగిపోతుందని చెప్పుకొచ్చారు.ఇవన్నీ ఏడాది క్రితం మాటలు. ఇప్పుడు అక్కడ చూస్తే కొండ పైకి ఎవరూ వెళ్లకుండా పెద్ద పెద్ద బండరాళ్లు వేసేశారు. కొండపై చిన్న గొయ్యి కూడా తవ్వలేదు. లారీ మట్టి వేయలేదు. మీటరు గోడ కట్టలేదు.


అదానీ డేటా సెంటర్‌కు సీఎం శంకుస్థాపన(ఫైల్)

జాయింట్ వెంచర్ ప్రాజెక్టు

మధురవాడలో ప్రాజెక్టు కోసం అదానీ గ్రూపు ... మిగతా 8వ పేజీలో

ఉద్యోగులు అష్టకష్టాలు



పీఎఫ్ రుణాలకూ ఏళ్లుగా ఎదురుచూపులు

- గతంలో దరఖాస్తు చేసిన 15 రోజుల్లోనే జమ
- ప్రస్తుతం ఏళ్లు గడుస్తున్నా చెల్లింపులు లేవు
- ఏపీ జీఎల్ఐకి దరఖాస్తు చేసినా అంతే..
- ఆరోగ్య శాఖలో వేలాది మంది దరఖాస్తులు పెండింగ్
- రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ చెల్లింపుల్లోనూ తీవ్ర జాప్యం
- ఇతర శాఖల ఉద్యోగులకూ అదే పరిస్థితి

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)
ప్రతి ప్రభుత్వ ఉద్యోగి నెల జీతం నుంచి కొంత మొత్తం పీఎఫ్, ఏపీజీఎల్ఐ పేరిట దాచుకుంటారు. అవసరమైన సందర్భంలో రుణాలు, పార్ట్ పేమెంట్ల పేరిట దరఖాస్తు చేసి కొంత మొత్తాన్ని తిరిగి తీసుకుంటారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఇలా దాచుకున్న డబ్బును కూడా తిరిగి ఇవ్వడం లేదు. అత్యవసర సమయాల్లో దరఖాస్తు చేసినా నెలల తరబడి వాటికి స్పందన కనిపించడం లేదు. ఫలితంగా అప్పులు చేసి అవసరాలను తీర్చుకోవాల్సిన దుస్థితి ఎదురవుతోందని ఉద్యోగులు వాపోతున్నారు.

వైసీపీ అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో ఉద్యోగులకు జగన్ సర్కార్ చుక్కలు చూపించింది. జీతాలతోపాటు ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ చెల్లింపుల్లోనూ నిర్లక్ష్యం ప్రదర్శించింది. దీంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వచ్చింది. గడిచిన నాలుగేళ్లగా ఆరోగ్య శాఖలో పనిచేసే వందలాది మంది ఉద్యోగులు వివిధ రకాల బెనిఫిట్స్ కోసం దరఖాస్తు చేసినా ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేదని చెబు తున్నారు. దీంతో అప్పులు చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని వాపోతున్నారు.

ఉమ్మడి విశాఖ జిల్లాలోని ఆరోగ్య శాఖ ఉద్యోగుల్లో సుమారు రెండు వేల మంది వివిధ అవసరాల కోసం జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (జీపీఎఫ్) నుంచి రుణాల కోసం దరఖాస్తు చేశారు. ఏడాది, రెండేళ్ల దాటుతున్నా వారి దరఖాస్తులకు మోక్షం లభించడం లేదు. కార్యాలయాల్లో ఆరా తీస్తే నిధులు లేవనే సమాధానం వస్తోంది. ప్రతి ఉద్యోగి జీతంలో ప్రతినెలా కొంత మొత్తాన్ని జనరల్ ప్రావిడెంట్ ఫండ్‌కు జమ చేస్తారు. పిల్లలు చదువులు, పెళ్లిళ్లు, ఇతర అవసరాలకు రుణాలు లేదా పార్ట్ పేమెంట్ రూపేణా ఇందులోనుంచి కొంత మొత్తాన్ని తీసుకుని అవసరాలను తీర్చుకుంటారు. అయితే గత నాలుగేళ్లగా దరఖాస్తు చేసుకోవడం మినహా చెల్లింపులు లేవని, ఈ మూడు నెలల్లో అతి కొద్దిమందికి మాత్రమే అందాయని చెబుతున్నారు.

సాధారణంగా జీపీఎఫ్ నుంచి రుణాలు లేదా పార్ట్‌పేమెం ట్ కోసం ఉద్యోగి దరఖాస్తు చేసిన 15 రోజుల్లోనే అతని ఖాతాలోని నిల్వలో నిబంధనల మేరకు నిధులు బ్యాంకు ఖాతాలో జమవుతాయి. వైసీపీ అధికారంలోకి వచ్చే వరకు జీపీఎఫ్ విషయంలో రాష్ట్రంలోని ఏ ఉద్యోగికీ ఇబ్బందులు ఎదురుకాలేదు. కానీ జగన్ అధికారం చేపట్టాక దాచుకున్న డబ్బు తీసుకోవాలన్నా నెలలకొద్దీ నిరీక్షించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో పాటు ఏపీ గవర్నమెంట్ లైఫ్ ఇన్సూరెన్స్ (ఏపీజీఎల్ఐ) కోసం కూడా సుమారు 500 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. నెలలు గడిచినా ఒక్క రూపాయి కూడా జమ కాలేదని వాపోతున్నారు. ఏపీజీఎల్ఐ కి ప్రతి ఉద్యోగి జీతంలో నెలనెలా ఆరు శాతం జమవుతుంది. ఈ మొత్తాన్ని అవసరమైనప్పుడు తీసుకునే వెసులుబాటు కూడా ఉంటుంది. ఇలా ఒక్కో ఉద్యోగికి సీనియారిటీని బట్టి కనీసం రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు వస్తుంది. దరఖాస్తు చేసిన మొత్తంలో సగం ఇచ్చినా చాలా అవసరాలు తీరేవని, చెల్లింపులపై ప్రభుత్వం పట్టనట్టు వ్యవహరిస్తోందని ఓ సీనియర్ అసిస్టెంట్ వాపోయారు. ఇక, సరండర్ లీవ్‌ల ... మిగతా 8వ పేజీలో

నకిలీ మద్యం స్వాధీనం - మెయిన్‌లో

సిటీలో నితిన్ గడ్కరీ



వేపగుంట మీనాక్షి కన్వెన్షన్ సెంటర్‌లో గురువారం సాయంత్రం 'ఎలైట్ మీట్' పేరుతో వివిధ వర్గాల నాయకులు, పారిశ్రామిక వర్గాలతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని సత్కరిస్తున్న అనకాపల్లి కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేశ్, పెందుర్తి అసెంబ్లీ జనసేన అభ్యర్థి పంచకర్ల రమేశ్‌బాబు - మెయిన్‌లో

బ్యాంకుల్లో పెన్షన్‌దారుల పాట్లు

- పండుటాకులతో ఆటలా... ప్రభుత్వ తీరుపై ఆగ్రహం

మల్కాపురం/కూర్మన్నపాలెం, మే 2:
బ్యాంకుల వద్ద పెన్షన్‌దారులు గురువారం నానాపాట్లు పడ్డారు. సామాజిక పింఛన్లు గత నెల సచివాలయాల్లో పంపిణీ చేశారు. అప్పుడే అనేక సమస్యలు తలెత్తాయి. ఆ విషయం ప్రభుత్వానికి తెలుసు. అవి పునరావృతం కాకుండా ఈ నెలలో అయినా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. కానీ ఏమాత్రం పట్టించుకోకుండా బ్యాంకుల్లో జమ చేయాలని నిర్ణయం తీసుకోవడంతో వృద్ధులు అనేక ఇబ్బందులు పడ్డారు. పెన్షన్ డబ్బు తీసుకుందామని చాలామంది గురువారం ఉదయాన్నే బ్యాంకులకు వచ్చారు. అయితే చాలాకాలంగా లావాదేవీలు లేకపోవడంతో ఖాతా మనుగడలో లేదని, డబ్బులు పడే అవకాశం లేదని సిబ్బంది సమాధానం ఇవ్వడంతో నిరాశగా వెనుతిరిగారు. కొన్ని బ్యాంకుల్లో మాత్రం సిబ్బంది ఆ ఖాతాకు కేవైసీ చేయించి తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చారు. ఇదిలావుండగా ఇళ్ల వద్దే పింఛన్లు అందించేందుకు సరిపడా యంత్రాంగం ఉన్నా ప్రభుత్వం ... మిగతా 8వ పేజీలో


బ్యాంక్‌లో అధిక సంఖ్యలో ఉన్న పెన్షన్‌దారులు

డా.కూటికుప్పలకు లైఫ్ టైమ్ ఎచీవ్‌మెంట్ అవార్డు


వెంకయ్యనాయుడునుంచి అవార్డు తీసుకుంటున్న సూర్యారావు

కంచరపాలెం, మే 2: ప్రముఖ వైద్యుడు డా.కూటికుప్పల సూర్యారావు దాసరి ఫిల్మ్స్ లైఫ్‌టైమ్ ఎచీవ్‌మెంట్ అవార్డు ఎంపికయ్యారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లో జరిగిన నిర్వహించిన వేడుకల్లో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతుమీదుగా ఈ అవార్డును సూర్యారావు స్వీకరించారు.ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు సూర్యారావు రెండు దశాబ్దాలుగా వైద్యరంగంలో అందిస్తున్న సేవలను కొనియాడారు. అవార్డుల కమిటీ చైర్మన్ రాంసత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మరికొందరు ఈ అవార్డులు అందుకున్నారు.

సైనిక్ క్యాంప్‌నకు ఎన్‌సీసీ క్యాడెట్స్ ఎంపిక

అక్కయ్యపాలెం, మే 2: గ్రేటర్ 26వ వార్డు ఎన్‌జీజీఓస్ కాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్‌సీసీ విద్యార్థులు ఎస్‌కే చాందిని, అమలాపురం దినేష్, పిట్టా పవన్ ఆలిండియా తల్ సైనిక్ క్యాంప్‌నకు ఎంపికైనట్టు పాఠశాల ఎన్‌సీసీ ప్రథమ శ్రేణి ఉన్నతాధికారి ఎంఎస్‌వీ విశ్వనాథం తెలిపారు. వీరంతా పెద్దాపురంలో శుక్రవారం జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు.ఈ క్యాంప్ జూన్ 30వ తేదీ వరకూ ఉంటుందని చెప్పారు. ఇందులో విజయం సాధించిన వారికి తిరుపతి, సికింద్రాబాద్, ఢిల్లీ స్థాయి వరకు వెళ్లే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికైన ఎన్‌సీసీ క్యాడెట్స్‌ను యూనిట్ కమాండర్ కల్నల్ అజయ్ కుమార్, పాఠశాల హెచ్‌ఎం బి.లక్ష్మీనరస అభినందించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

అక్కయ్యపాలెం, మే 2: నిర్వహణ పనులు చేపడుతున్నందున శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీఈపీడీసీఎల్ ఈఈ బి.సింహాచలం నాయుడు తెలిపారు. నరసింహనగర్, రైతుబజారు, విద్యుత్‌నగర్, కిరణ్‌పార్క్, గణేష్‌నగర్ ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదన్నారు.


మాట్లాడుతున్న వంశీకృష్ణ, పక్కన విష్ణుకుమార్‌రాజు


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, పక్కన వంశీకృష్ణ

కూటమి అభ్యర్థుల గెలుపునకు సహకరించాలి

» జనసేన అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్

మహారాణిపేట, మే 2: కూటమి అభ్యర్థులకు మద్దతుగా నిలవాలని విశాఖ బార్ అసోసియేషన్ ప్రతినిధులను దక్షిణ నియోజకవర్గ జనసేన అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ కోరారు. గురువారం శ్రీనివాస్ జిల్లా కోర్టులో న్యాయవాదులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవ్యవస్థలో మేధావులు, పెద్దలు... ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని కోరారు. ఎంపీ ఎం. శ్రీ భరత్‌ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా, సమాజంపై అవగాహన ఉన్నవారు తనకు అవకాశం కల్పించాలని కోరారు. నార్త్ అభ్యర్థి విష్ణుకుమార్ రాజు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పాస్టర్స్‌తో శ్రీభరత్ భేటీ

ప్రతీ ఒక్కరు కూటమి ప్రభుత్వానికి ఓటు వేసి మైనారిటీల అభివృద్ధిలో బాగస్వామ్యం కావాలని విశాఖ ఎంపీ అభ్యర్థి ఎమ్. శ్రీభరత్ పిలుపునిచ్చారు. గురువారం టీడీపీ కార్యాలయంలో పాస్టర్స్‌తో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్టియన్ల పట్ల జగన్‌కు ఎలాంటి ప్రేమ లేదని విమర్శించారు. వైసీపీ నాయకులు క్రిస్టియన్ భూములు దోచుకుని చరిత్ర హీనులుగా మిగిలారని అన్నారు. క్రిస్టియన్ శ్మశానవాటిక సమస్య కోర్టులో ఉన్నా ఇష్టా నుసారంగా చర్యలు తీసుకుంటుందని ఆరోపించారు. ఈ సమావేశంలో దక్షిణ నియోజకవర్గకూటమి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీని వాస్, గండిబాబ్జీ, సీతంరాజు సుధాకర్ , విల్లూరి బాస్కరరావు, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖలో లక్ష ఉద్యోగాలు కల్పిస్తాం: శ్రీభరత్

మహారాణిపేట: విశాఖ ఎంపీగా అవకాశమిస్తే లక్ష ఉద్యోగాలు కల్పిస్తానని టీడీపీ ఎంపీ అభ్యర్థి ఎమ్ శ్రీభరత్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమ, అభివృద్ధి రెండూ సమానంగా అందిస్తామన్నారు. అలాగే, రాష్ట్ర ఆదాయాన్ని పెంచే మార్గాన్ని చూపిస్తామని తెలిపారు. టీడీపీ మంజూరు చేసిన ఇళ్లను అర్హులందరికీ అందజేస్తామని పేర్కొన్నారు. బీసీలకు ఏప్రిల్ నుంచే రూ. 4వేలు పెన్షన్ అందజేస్తామన్నారు. పోలవరాన్ని పూర్తికి కృషి చేస్తామని తెలిపారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు వల్ల ప్రజల భూమికి భద్రత లేదని అన్నారు. ఈ నేపథ్యంలో ఈ చట్టాన్ని రద్దు చేస్తామని తెలిపారు. విద్యుత్ రేట్లు పెంచమని స్పష్టంచేశారు. గండి బాబ్జీ, నాయకులు పాల్గొన్నారు.

సత్యజిత్‌రే గొప్ప సినీదర్శకులు

సీతంపేట, మే 2: ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో వైజాగ్ ఫిల్మ్ సొసైటీ వ్యవస్థాపక గౌరవ కార్యదర్శి నరప ప్రకాశరావు అధ్యక్షతన అస్కార్ అవార్డు గ్రహీత, భారతరత్న, సినీ దర్శకుడు సత్యజిత్ రే 103వ జయంతిని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆదాయపు పన్ను శాఖ అడిషినల్ కమిషనర్ గోపి కృష్ణ, భరణికాన రామారావు, బెంగాలి అసోసియేషన్ కార్యదర్శి బర్మన్, ఎంవీవీ గుప్త తదితరులు విచ్చేసి సత్యజిత్ రే చిత్రపటానికి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ సినిమా రంగంలో గర్వించదగ్గ దర్శకులలో సత్యజిత్ రే ఒకరన్నారు. ఆయన చిత్రాలు బెంగాలీలో సినిమాలు తీసినప్పటికీ భాషా భేదం లేకుండా అందరికీ అర్థమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సూరపనేని విజయకుమార్, బి.చిన్నారావు, హుస్సేన్, చాట్ల బాబూరావు రెడ్డి, ఐ. ఈశ్వరరావు, డాక్టర్ బాబ్జీ, అనురాధ పాల్గొన్నారు.

యువత ఓటింగ్‌లో పాల్గొనాలి


మాట్లాడుతున్న ఆచార్య డీవీఆర్ మూర్తి

సీతంపేట, మే 2: ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కునుసద్వినియోగం చేసుకోవాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం పరీక్ష విభాగాల డీన్ ఆచార్య డీవీ ఆర్ మూర్తి పేర్కొన్నారు. ద్వారకానగర్‌లో గల బీవీకే కళాశాలలో భారత ప్రజాసంబంధాల సంఘం (పీఆర్ ఎస్ఐ) విశాఖశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సులో ముఖ్య అతిగా ఆయన మాట్లాడారు. 1962లో దేశ జనాభాల 21.63 కోట్ల మంది ఓటింగ్‌లో పాల్గొనగా, నేడు వారి సంఖ్య 94.5 కోట్లకు చేరిందన్నారు. సామాజిక వేత్త పాలమూరు శేషమాంబ మాట్లాడుతూ ఓటు హక్కు ద్వారా యువత తమ భవిష్యత్తును తీర్చిదిద్దే వారి చేతికి పరిపాలనా అధికారం ఇవ్వవచ్చునన్నారు. పీఆర్ఎస్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పీఎల్‌కే మూర్తి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోకంటే పట్టణాల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ఐ దక్షిణ భారత ఉపాధ్యక్షుడు యుఎస్ శర్మ, విశాఖ శాఖ అధ్యక్షులు ఎంకేవీఎల్ నరసింహం, విజయప్రసాద్, వాగ్దేవి సత్యనారాయణ, ఆధ్యాత్మికవేత్త రాజశేఖర్, ప్రిన్సిపాల్ టి.గోవిందరావు పాల్గొన్నారు.


వృద్ధురాలితో ముచ్చటిస్తున్న బీజేపీ నాయకులు సునీల్ అగర్వాల్


ప్రచారంలో మహిళలతో విష్ణుకుమార్‌రాజు కుమార్తె శ్యామల దీపిక

విష్ణుకుమార్‌రాజుకు మద్దతుగా ప్రచారం

» ఉత్తరంలో బీజేపీ శ్రేణుల కరపత్రాలు పంపిణీ

అక్కయ్యపాలెం, మే 2 : ఉత్తర నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పి.విష్ణుకుమార్‌రాజు మద్దుతుగా ఆయన కుమార్తె శ్యామల దీపిక, అల్లుడు సునీల్ వేర్వేరుగా గ్రేటర్ 44, 45 వార్డుల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. పలు వార్డుల్లో ఉదయం, సాయంత్రం విస్తృత ప్రచారం చేశారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో విష్ణుకుమార్‌రాజును గెలిపించేందుకు కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు కష్టాలు ఉండవన్నారు. ప్రతి ఒక్కరూ సుఖ శాంతులతో జీవిస్తారన్నారు. ఈకార్యక్రమంలో 44వ వార్డు బీజేపీ అధ్యక్షుడు ఎన్. రఘునాధ్ తదితరులు పాల్గొన్నారు.

కమలం గుర్తుకు ఓటు వేయాలి

సీతమ్మధార: నీతి నిజాయితీలతో ఎన్నికల్లో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థి విష్ణుకుమార్‌రాజుని కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని బీజేపీ నాయకురాలు, ఆయన కుమార్తె శ్యామల దీపిక ప్రజలకు కోరారు. 25వ వార్డు సీతంపేట, కనకమ్మవారి వీధి, గొల్లవీధి, రెల్లివీధి తదితర వీధుల్లో టీడీపీ వార్డు అధ్యక్షుడు నమ్మి రవికుమార్, జనసేన, బీజేపీ నాయకులతో కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు. కమలం గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆమెకు మహిళలు హారతులిచ్చి స్వాగతం పలికారు. ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ సైకిల్ గుర్తుకువేసి ఆయనను గెలిపించాలని కోరారు. అందరికి తోడుగా అందుబాటులో విష్ణుకుమార్‌రాజుకే ఓటు వేసి గెలిపించుకోవాలని బీజేపీ నాయకులు సునీల్ అగర్వాల్, టీడీపీ 24వ వార్డు అధ్యక్షురాలు బర్ల పద్మలత కోరారు. నక్కవానిపాలెం, క్రాంతినగర్, రేసపువానిపాలెం తదితర ప్రాంతాల్లో ప్రచారం చేపట్టారు.

మద్రిపాలెం: ఉత్తర కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు, విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్‌ను గెలిపించాలని కోరుతూ మద్రిపాలెంలోని పలుకాలనీల్లో జనసేన కన్వీనర్ పసుపులేటి ఉషాకిరణ్, టీడీపీ మాజీ కార్పొరేటర్ పొలమరశెట్టి నర్సకుమారి ప్రచారం చేశారు. జనసేన నాయకులు నీరుకొండ దివాకర్, కవి గోపి, అధికసంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాధవధార; విశాఖ ఎంపీగా ఎం.శ్రీభరత్ విజయం తథ్యమని ఆయన సోదరులు వెంకటరాయుడు, అర్జున్ పేర్కొన్నారు. 51వవార్డులో గురువారం కూటమి పార్టీల ప్రచారంలో ఆయన మాట్లాడారు. మమేకమై కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేశారు. టీడీపీ వార్డు అధ్యక్షులు సనపల.కీర్తి అధ్వర్యంలో జరిగిన ఈ ప్రచారంలో ముందుగా గాంధీనగర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. నాయకులు జాన్, టి.శ్రీనివాసరావు ఉన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

» ఉత్తర నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి కేకే రాజు


అక్కయ్యపాలెంలో ప్రచారం చేస్తున్న కేకే రాజు

అక్కయ్యపాలెం, మే 2: అభివృద్ధి, సంక్షేమమే తన సంకల్పమని వైసీపీ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు అన్నారు. విశాఖ ఎంపీ అభ్యర్థిని బొత్స ఝాన్సీ లక్ష్మితో కలిసి గ్రేటర్ 43వ వార్డులో కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ ఆధ్వర్యంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అక్కయ్యపాలెం, నందగిరినగర్, నరేంద్రనగర్, చెక్కుడురాయి బిల్డింగ్, జగన్నాధపురం ప్రాంతాల్లో పర్యటించారు. ఈ మేరకు ఆయనకు స్థానికులు హారతులిచ్చి స్వాగతించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎన్నికల్లో తాను స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయినా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. అక్కయ్యపాలెం రోడ్డు విస్తరణ పనులు, నాణ్యమైన విద్యుత్ సరఫరాకు సబ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. 24 గంటల పాటు నీటి సరఫరాకి పనులు సుమారుగా పూర్తి చేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, స్టేట్ మైనారిటీ చైర్మన్ జాన్‌వెస్లీ పాల్గొన్నారు.

మురళీనగర్ ; ఎన్‌జీజీఓస్ కాలనీలో జరిగిన ఆత్మీయ సమావేశంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు పాల్గొన్నారు. పార్టీ నాయకులు బి.విజయ్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతు, ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుపై ఓటేసి పార్టీ విజయానికి బాటలు వేయాలని అభ్యర్థించారు. సమావేశంలో మాధవధారకు చెందిన టీడీపీ సీనియరు నాయకుడు కె.వరదరాజులుకి కండువావేసి వైసీపీలోకి ఆహ్వానించారు. ఎన్నికల్లో విజయం కోసం ప్రతి కార్యకర్త శ్రమించాలని వైసీపీ విశాఖ ఎంపీ అభ్యర్థిని బొత్స.ఝాన్సీ పిలుపునిచ్చారు. గురువారం మురళీనగర్‌లో జరిగిన పార్టీ శ్రేణుల ఆత్మీయ సమావేశంలో ఆమె మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే తైనాల. విజయకుమార్, వీఎంఆర్‌డీఏ చైర్మన్ చంద్రమౌళి, కార్పొరేటర్లు, కార్పొరేషన్ల చైర్మన్లు, సచివాలయ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు ఉన్నారు.

హోం ఓటింగ్‌కు పటిష్ట చర్యలు: కలెక్టర్

డాబాగార్డెన్స్, మే 2 : ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జిల్లాలో 85 ఏళ్లు దాటిన వయోవృద్ధులకు, 40శాతం అంగవైకల్యంపైబడిన వారికి ఈ నెల 7, 8వ తేదీల్లో హోం ఓటింగ్ నిర్వహిస్తామని కలెక్టర్ ఎ.మల్లికార్జున తెలిపారు. ఒక వేళ ఆరెండురోజుల్లో ఎవరైనా మిగిలిపోతే 9న మరొకసారి అవకాశం కల్పిస్తామన్నారు.ఫారం 12 డీ ద్వారా ఇప్పటికే బీఎల్‌ఓలకు దరఖాస్తు అందజేసిన ఓటర్లకు ఈ నెల 7,8 తేదీల్లో ఇంటివద్దే ఏడుగురు అధికారులతో కూడిన బృందం వెళ్లి ఓటింగ్ ప్రక్రియ నిర్వహిస్తుందని పేర్కొన్నారు. అభ్యర్థులు అన్ని విధాలుగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో ఏడీసీ కే.ఎస్.విశ్వనాధన్ విధివిధానాలపై సాంకేతిక అంశాలపై అభ్యర్థులకు అవగాహన కల్పించారు.

రైల్వే కబడ్డీ టోర్నీ విజేతలు ఎలక్ట్రికల్, మెకానికల్


ట్రోఫీ అందిస్తున్న స్పోర్ట్సు ఆఫీసర్

విశాఖపట్నం (స్పోర్ట్సు), మే 2: తూర్పుకోస్తారైల్వే స్పోర్ట్సు అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వాల్తేరు డివిజన్ అంతర్ శాఖల కబడ్డీ చాంపియన్‌షిప్ పోటీలు గురువారం ముగిశాయి. పురుషుల విభాగంలో ఎలక్ట్రికల్ (ఆపరేషన్స్), మహిళల విభాగంలో మెకానికల్ (సీ అండ్ డబ్ల్యు) జట్లు చాంపియన్ ట్రోఫీలను కైవసం చేసుకున్నారు. పురుషుల కేటగిరిలో క్యారేజ్ అండ్ వ్యాగన్స్, మహిళల కేటగిరిలో సివిల్ ఇంజనీరింగ్ శాఖలు రన్నరప్‌గా నిలిచాయి. టోర్నీ ముగింపు కార్యక్రమానికి వాల్తేరు రైల్వే స్పోర్టు ఆఫీసర్ ప్రవీణ్ భాటి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రదాన కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్, కబడ్డీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పవన్ సభకు భారీ బందోబస్తు

పూర్ణామార్కెట్, మే 2: పోలీస్ వ్యూహం మధ్య పూర్ణామార్కెట్ దుర్గాలమ్మ గుడి వద్ద జనసేన అధినేత పవన్ కల్యాణ్ బహిరంగ సభ జరిగింది. పోలీసులు భారీ బందోబస్తు, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద బారికేట్లను ఏర్పాటు చేశారు. స్పెషల్ బెటాలియన్‌తోపాటు నగరలోని పలు పోలీసు స్టేషన్లనుంచి భారీ సంఖ్యలో పోలీస్ బలగాలను సభా ప్రాంగంణం వద్దకు తరలించారు.

వైసీపీని సముద్రంలో కలిపేయండి

... 7వ పేజీ తరువాయి

వస్తే భద్రతకు, రక్షణకు, స్వేచ్ఛకు అధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు. ఎవరైనా ఆడపిల్లల జోలికి వెళ్లినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా మోకాళ్లు విరగ్గొట్టి జగదాంబ సెంటర్‌లో నిలబెడతామన్నారు.

విశాఖలో అందమైన రుషికొండకు బోడిగుండు కొట్టించారని, మళ్లీ అటువంటిది తేలేమన్నారు. వైసీపీ నాయకులు సర్క్యూట్ హౌస్, దసపల్లా భూములు, క్రిస్టియన్ భూములు లాక్కున్నారని, తాము అధికారంలోకి వచ్చిన తరువాత వారు కాజేసిన భూములపై ప్రత్యేక కమిషన్ వేసి విచారణ చేయిస్తామని హామీ ఇచ్చారు. గూండాల బెదిరింపులకు భయపడి డబ్బున్నవారు విదేశాలకు వెళ్లిపోతున్నారని, విశాఖలో ఎవరూ అలా వెళ్లాల్సిన అవసరం లేదని, నిలబడి పోరాడాలని, తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. విశాఖ ప్రజల గుండెలకు నిప్పు అంటించి ధైర్యం నింపడానికే వచ్చానన్నారు. స్టీల్‌ప్లాంటు కోసం 32 మంది ప్రాణత్యాగం చేశారని, అలా పోరాటం చేస్తేనే ఏదైనా దక్కుతుందన్నారు. మార్పు కోసం ముందుకురావాలని, ప్రతి ఒక్కరూ ఓట్లు వేయాలని కోరారు.

విశాఖలో వైసీపీ నాయకులు ఇస్లాం బ్యాంక్ ఏర్పాటు చేస్తామని చేయలేదని, రంజాన్ తోఫా రద్దు చేశారని, షాదీ తోఫా లక్ష రూపాయిలు ఇస్తామని ఇవ్వలేదని, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు పంపిణీ చేయలేదని, ఉర్దూ భాషను ప్రోత్సహించలేదని విమర్శించారు. ముస్లింలకు పెన్షన్లు, ఇంటి స్థలాలు ఇస్తామని, రూ.5 లక్షల వడ్డీ లేని రుణం ఇస్తామని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. మత్స్యకారులకు ఉపయోగపడని జీఓ నంబరు 217 రద్దు చేస్తామని, వారికి ఏడాదికి రూ.20 వేలు సాయం చేస్తామని హామీ ఇచ్చారు. అవసరమైన ప్రాంతాల్లో జెట్టీలు నిర్మిస్తామన్నారు. ఈ సభలో టీడీపీ ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్, దక్షిణ అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్, తూర్పు అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబు, ఉత్తరం అభ్యర్థి విష్ణుకుమార్ రాజు, గాజువాక అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు, పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి పెతంకశెట్టి గణబాబు ప్రసంగించారు.

అతీగతీ లేని అదానీ డేటా సెంటర్

... 7వ పేజీ తరువాయి

వైజాగ్ టెక్ పార్క్ లిమిటెడ్ పేరుతో ఒక అనుబంధ కంపెనీని ఏర్పాటుచేసింది. ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్, టెక్నాలజీ బిజినెస్ పార్కు, అందులోనే స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, రిక్రియేషన్ సెంటర్ వస్తాయని వెల్లడించింది. వాక్ టు వర్క్ విధానంలో ఉద్యోగులకు ఆ పరిసరాల్లోనే నివాస గృహాలు నిర్మిస్తామని ప్రకటించింది. అమెరికాకు చెందిన ఎడ్జ్ కనెక్స్ సంస్థతో కలిసి జాయింట్ వెంచర్ కింద ఈ ప్రాజెక్టు చేపట్టింది. కొండపై 200 మెగావాట్ల సామర్థ్యంతో ఒక డేటా సెంటర్, 100 మెగావాట్ల సామర్థ్యంతో మరో డేటా సెంటర్ నిర్మించాల్సి ఉంది.

అదానీకి భూ కేటాయింపు కోర్టు ధిక్కారం

- ఈఏఎస్ శర్మ, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి

అదానీ డేటా సెంటర్‌కు మధురవాడలో 270 ఎకరాలు కేటాయించడం నిబంధనల ఉల్లంఘన కిందకు వస్తుందని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఈఏఎస్ శర్మ పేర్కొన్నారు. పోరంబోకు భూములను రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటు పార్టీలకు కేటాయించకూడదన్నారు. ఈ కేటాయింపు వెనుక రాజకీయ ప్రయోజనాలు ఉన్నాయని, ఇవన్నీ అవినీతి నిరోధక చట్టం కిందకు వస్తాయన్నారు. విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) కొండలను పరిరక్షిస్తూ మాస్టర్ ప్లాన్ తయారు చేయాల్సి ఉండగా..రాజకీయ ఒత్తిళ్లతో వాటిని కూడా ఉపయోగించుకునేలా మాస్టర్ ప్లాన్ తయారు చేసిందని ఆరోపించారు. ఇది పర్యావరణ విఘాతంగా చూడాల్సి ఉందన్నారు. జీవీఎంసీ, జిల్లా యంత్రాంగం కూడా ఈ విషయంలో ప్రేక్షకపాత్ర వహించాయని, కొండను అదానీకి కేటాయించేందుకు సహకరించాయని ఆరోపించారు. అదానీ కొండకు ఐలా హోదా ఇచ్చారని, దీనివల్ల ఆ సంస్థ జీవీఎంసీకి ఎటువంటి పన్నులు చెల్లించదన్నారు. సామాన్య ప్రజల నుంచి ఏడాదికేడాది పన్నులు పెంచి ముక్కుపిండి వసూలు చేస్తున్న జీవీఎంసీ ఏ అధికారంతో అదానీకి మినహాయింపు ఇచ్చిందని శర్మ ప్రశ్నించారు.

ఉద్యోగులు అష్టకష్టాలు

... 7వ పేజీ తరువాయి

సంగతి సరేసరి. ఏడాదికి ఒక్కో ఉద్యోగి 30 సరెండర్ లీవ్‌లు వస్తాయి. వీటిలో 15 వరకు ఎన్‌క్యాష్ చేసుకునే అవకాశం ఉంటుంది. ఆరోగ్యశాఖలో సుమారు వెయ్యి మంది ఉద్యోగులు మూడేళ్లుగా సరండర్ లీవ్ ఎన్‌క్యాష్ చేసుకునేందుకు దరఖాస్తు చేశారు. కానీ ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదు.

రిటైర్మెంట్ బెనిఫిట్స్‌కూ దిక్కులేదు

ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్ అయితే ప్రభుత్వం మొత్తంలో బెనిఫిట్స్ అందించాలి. నిధుల లేమి కారణంగా ఉద్యోగ విరమణ వయసును ప్రభుత్వం పెంచేసింది. దీంతో రెండేళ్లుగా అనేక శాఖల్లో పదవీ విరమణలు లేవు. కానీ ఈ ఏడాది జనవరి నుంచి పదవీ విరమణ చేస్తున్న ఉద్యోగుల సంఖ్య పెరిగింది. వీరంతా రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌కు దరఖాస్తు చేయడం మినహా ప్రభుత్వం నుంచి స్పందన లేదు. సకాలంలో నెలవారీ జీతాలు చెల్లించక, దాచుకున్న డబ్బును కూడా తిరిగివ్వక, ఉద్యోగ విరమణ చేసినా బెనిఫిట్స్ గురించి పట్టించుకోకుండా ఉద్యోగులను ప్రభుత్వం అన్నిరకాలుగా వేధింపులకు గురిచేస్తోందని వారంతా వాపోతున్నారు.

బ్యాంకుల్లో పెన్షన్‌దారుల పాట్లు

... 7వ పేజీ తరువాయి

మాత్రం బ్యాంకుల్లో నగదును జమ చేయడంపై అనేకమంది ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేదో కావాలనే చేస్తున్నట్టుగా ఉందని పలువురు వ్యాఖ్యానించారు.

ఇంటి వద్దే ఇచ్చేలా చూడాలి

- ఒ.రాములమ్మ, దువ్వాడ

ఇంటికొచ్చి పింఛన్లు ఇస్తే ప్రయోజనకరంగా ఉంటుంది. బ్యాంకుకు వెళ్లి తీసుకోవాలంటే మరొక వ్యక్తి సాయం తప్పనిసరిగా తీసుకోవాలి.పింఛన్ కోసం ఇలా ఎండలో తిప్పడం సరికాదు. ఇళ్లవద్దే పింఛన్ ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

నేటినుంచి మనోవికాస శిక్షణ శిబిరం

డాబాగార్డెన్స్, మే 3: శ్రీ గీతా ప్రచార సమితి ఆధ్వర్యంలో గీతాభవన్‌లో 21వ మనోవికాస శిక్షణ శిబిరం మే 3 నుంచి 10 రోజుల పాటు నిర్వహిచనున్నట్లు అధ్యక్షులు చావలి విశ్వేశ్వరరావు, చైర్‌పర్సన్ డి.కనకవల్లి తెలిపారు. ధ్యానం, గీతా పారాయణం, దేశభక్తిపాటలు, చిత్రలేఖనం అంశాలపై శిక్షణ ఉంటుందన్నారు.

జనరంజకంగా కూటమి మేనిఫెస్టో

తెలుగుదేశం పార్టీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి గణబాబు


లక్ష్మీనగర్‌లో మాట్లాడుతున్న గణబాబు

మల్కాపురం, మే 2: కూటమి ప్రకటించిన మేనిఫెస్టో జనరంజకంగా ఉందని, దీనివల్ల అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని తెలుగుదేశం పార్టీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి పి.గణబాబు అన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని కోరారు. ఇక్కడి హిమాచల్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధిక శాతం మహిళలకు మేలు చేసే విధంగా మేనిఫెస్టో ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏటా జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసి ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలను నిరుద్యోగులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. తమ మేనిఫెస్టోను చూసి వైసీపీ నాయకులు భయాందోళన చెందుతూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. వైసీపీ తప్పుడు ప్రచారాలను అందరూ తిప్పికొట్టాలన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తదితర పథకాలను ఎంతో అద్భుతంగా ఉన్నాయని అందరూ ప్రశంసిస్తున్నారన్నారు. వైసీపీ అరాచక పాలనకు ప్రజలంతా చరమగీతం పాడాలని కోరారు. సమావేశంలో నాయకులు కాకి పోలిరెడ్డి, నక్కా లక్ష్మణరావు, విశ్వనాథుల దినకర్, మాతా శ్రీను, కోరాడ శ్రీను, తదితరులు పాల్గొన్నారు. కాగా 58వ వార్డులో గణబాబు కుమార్తె శ్రీజ సింహ తన తండ్రిని గెలిపించాలంటూ గురువారం సాయంత్రం ప్రచారం చేశారు. కూటమి ప్రకటించిన మేనిఫెస్టో ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు.

కూటమి విజయంతోనే రాష్ట్రాభివృద్ధి

గోపాలపట్నం: తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థుల విజయంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టీడీపీ 'పశ్చిమ' అభ్యర్థి పి.గణబాబు అన్నారు. 91వ వార్డు లక్ష్మీనగర్‌లో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ గోపాలపట్నం పరిసర వార్డుల్లో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టానని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేవస్థానం భూ సమస్యల పరిష్కారం కూడా జరుగుతుందన్నారు. అలాగే యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి పథకాలతో మేలు చేకూరుతుందన్నారు. తనను గెలిపిస్తే నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గణబాబు.. పక్కన ప్రచారంలో పాల్గొన్న ఆయన కుమార్తె శ్రీజ సింహ


52వ వార్డులో మహిళకు నమస్కారం చేస్తున్న ఆనంద్‌కుమార్


కరాసలో టిఫిన్ దుకాణంలో దోశ వేస్తున్న 'ఆడారి'


40వ వార్డులో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న రమాకుమారి

గెలుపే ధ్యేయంగా ముందుకు సాగాలి

వైసీపీ నాయకులు, కార్యకర్తలకు సూచించిన పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్

ఎన్.ఎ.డి. జంక్షన్ మే 2: ఎన్నికల్లో విజయం సాధించేంత వరకు నాయకులు, కార్యకర్తలు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా గెలుపే ధ్యేయంగా ముందుకు సాగాలని, అందరికీ అండగా తానుంటానని వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ సూచించారు. 52వ వార్డు పరిధిలోని కరాసలో గురువారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గత ఏడాదిన్నర కాలంలో సొంత నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టానని, దీనిని తట్టుకోలేక పలువురు టీడీపీ నాయకులు వైసీపీ కార్యకర్తలను బెదిరిస్తున్నారన్నారని ఆరోపించారు.

ప్రచారంలో భాగంగా కరాసలో తోపుడు బండిపై టిఫిన్ విక్రయిస్తున్న మహిళ వద్దకు ఆనంద్‌కుమార్ వెళ్లి పెనంపై స్వయంగా దోశ వేయడంతో పాటు ఆ మహిళ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, నాయకులు మారుతి, ఆల్ఫా కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

జగన్ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి: ఆనంద్‌కుమార్ సోదరి రమాకుమారి

మల్కాపురం: సీఎం జగన్ ప్రకటించిన జనరంజకమైన మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌ను గెలిపించవలసిందిగా ఆయన సోదరి, ఎలమంచిలి మునిసిపల్ ఛైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి విజ్ఞప్తి చేశారు. కొత్తనక్కవానిపాలెంలోని వైసీపీ కార్యాలయంలో 40వ వార్డు వైసీపీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆమె మాట్లాడుతూ కూటమి ప్రకటించిన మేనిఫెస్టోను ఎవరూ నమ్మడం లేదని, అది ప్రజలను మోసం చేసేందుకు విడుదల చేసిన బూటకపు మేనిఫెస్టో అని అన్నారు. గత ఎన్నికల్లో సీఎం జగన్ నవరత్నాలు పథకాలను ప్రకటించి ఎలా అమలు చేశారో, ఇప్పుడు ప్రకటించిన మేనిఫెస్టో మేనిఫెస్టోలోని హామీలను కూడా తప్పనిసరిగా అమలు చేస్తారన్నారు. ఎమ్మెల్యేగా ఆనంద్‌కుమార్‌ను, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పశ్చిమ పరిశీలకురాలు పీలా ఉమారాణి, కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు, వైఎస్సార్‌టీయూసీ ఉత్తరాంధ్ర అధ్యక్షుడు కలిదండి బద్రీనాథ్, నాయకులు భోగవిల్లి నాగభూషణం, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాకాలనీలో ప్రచారం

గ్రేటర్ 60వ వార్డు పరిధి ఇందిరాకాలనీలో తన సోదరుడైన ఆడారి ఆనంద్‌కుమార్‌ను 'పశ్చిమ' ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతూ పిళ్లా రమాకుమారి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. సీఎం జగన్ ప్రకటించిన మేనిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కూటమి మేనిఫెస్టో మోసపూరితమైనదని అన్నారు. అనంతరం ప్రజలతో మాట్లాడి స్థానికంగా నెలకొన్న సమస్యల గురించి అడిగి తెలుసుకుని, వాటిని దశలవారీగా పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పీవీ సురేశ్, వైసీపీ వార్డు అధ్యక్షుడు ఆడారి హరీశ్, తదితరులు పాల్గొన్నారు.


సీఎండీ అతుల్‌భట్ సమావేశమైన ఇంటక్ నాయకులు

కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఉక్కు సీఎండీకి వినతి

ఉక్కుటౌన్‌షిప్, మే 2: స్టీల్‌ప్లాంట్‌లో విధులు నిర్వహిస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, ప్రతినెలా సకాలంలో వేతనాలు చెల్లించాలని సీఎండీ అతుల్‌భట్‌ను ఇంటక్ ఉక్కు నాయకులు కోరారు. పరిపాలన భవనంలో గురువారం సీఎండీతో పలువురు నాయకులు సమావేశమై నూతన వేతనాలను చెల్లించాలని, కర్మాగారంలో పూర్తి స్థాయి ఉత్పత్తిని చేపట్టాలని, కార్మికుల ప్రధాన సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ప్లాంట్‌లో త్వరలో పూర్తి స్థాయి ఉత్పత్తి జరుగుతుందని సీఎండీ చెప్పారని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్, అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లూ.. వైసీపీ నాయకుల ఉచ్చులో పడొద్దు

టీడీపీ గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్


సమావేశంలో మాట్లాడుతున్న ప్రసాదుల శ్రీనివాస్

గాజువాక, మే 2: రాష్ట్ర ప్రజలు కడుతున్న పన్నులతో జీతాలు తీసుకుంటున్న ఆర్పీలు, వలంటీర్లు వైసీపీ నాయకుల ఉచ్చులో పడి ప్రజల దృష్టిలో చులకన కావద్దని తెలుగుదేశం పార్టీ గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు. ఇక్కడి పార్టీ కార్యాలయంలో గురువార జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గాజువాకలో వైసీపీ నాయకుల ఒత్తిడితో ప్రజలను ఆర్పీలు ప్రలోభపెడుతున్నారన్నారు. రాష్ట్రంలో డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసిన చరిత్ర చంద్రబాబుదన్నారు. వలంటీర్లు తమ పార్టీ కార్యకర్తలని వైసీపీ నాయకులు చెప్పుకుంటున్నారని ఆరోపించారు. సమాజం పట్ల, ఎన్నికల వ్యవస్థపై టీడీపీ గాజువాక అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు గౌరవం పాటిస్తూ నిబంధనలను అమలు చేస్తున్నారన్నారు. కానీ వైసీపీ నాయకులు బెదిరిస్తూ ఆర్పీలు, వలంటీర్లను ఎన్నికల కోసం వినియోగించుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు కరణం కనకారావు, రౌతు గోవిందరావు, గోమాడ వాసు, సింగూరు అనంత్, ఆర్.రత్నం, తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు ఊపిరిని ఆపాలనుకున్న ప్రభుత్వాలకు బుద్ధి చెబుతాం

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు

కూర్మన్నపాలెం, మే 2: ఉక్కు కర్మాగారం ఊపిరిని ఆపాలనుకున్న ప్రభుత్వాలకు ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు హెచ్చరించారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 1,175వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా కమిటీ నాయకుడు వరసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉక్కు ఊపిరిని ఆపేయాలనే కుట్రతో అదానీ గంగవరం పోర్టులో ఇరవై రోజుల పాటు సుమారు రెండు లక్షల టన్నుల కోకింగ్ కోల్, లైమ్‌స్టోన్, విదేశాల నుంచి దిగుమతి చేసిన బొగ్గును దిగ్బంధించినా నిమ్మకు నీరెత్తినట్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరించాయని, రాష్ట్ర హైకోర్టు దిశానిర్దేశం చేస్తే కానీ అతీగతీ లేదన్నారు. విశాఖ ఉక్కు తెలుగోడి హక్కంటూ మన ఓటు ద్వారా మరోసారి రాజకీయ నాయకులకు తెలియజేద్దామన్నారు. కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు డీసీహెచ్ వెంకటేశ్వర్లు, దినేశ్, కామేశ్, శ్రీనివాస్, రామ్మోహన్‌కుమార్, నరేంద్ర, రమణ, తదితరులు పాల్గొన్నారు.


దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న వరసాల శ్రీనివాసరావు


విమానాశ్రయంలోకి వెళుతున్న పవన్‌కల్యాణ్

పాలకొండ వెళ్లొచ్చిన పవన్‌కల్యాణ్

గోపాలపట్నం, మే 2: నగరంలోనే ఉన్న జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ గురువారం శ్రీకాకుళం జిల్లా పాలకొండ ప్రచార సభలో పాల్గొనడానికి విమానాశ్రయానికి రావడంతో ఆయనకు నాయకులు, అభిమానుల నుంచి ఘన స్వాగతం లభించింది. నగరంలోని రాడిసన్ బ్లూ హోటల్ నుంచి మధ్యాహ్నం మూడు గంటలకు ఆయన ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు.

అనంతరం హెలికాప్టర్‌లో పాలకొండ వెళ్లారు. అక్కడ పర్యటనను ముగించుకున్న అనంతరం సాయంత్రం ఆరు గంటలకు ఇక్కడి విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆ తర్వాత రోడ్డు మార్గం గుండా నగరంలో ప్రచారం చేపట్టేందుకు వెళ్లారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలివే..

ఆటోనగర్, మే 2: చినగంట్యాడ సబ్ స్టేషన్ పరిధిలో నిర్వహణ పనులు చేపడుతున్నందున శుక్రవారం ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వివిధ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని ఈపీడీసీఎల్ జోన్-2 ఈఈ బీకే నాయుడు తెలిపారు. ఈ కారణంగా కుంచుమాంబ కాలనీ, శ్రామికనగర్, ఎర్రగెడ్డ కాలనీ, చైతన్యనగర్, చినగంట్యాడలో విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

4, 5 తేదీల్లో శారదాపీఠంలో హోమాలు

పెందుర్తి, మే 2: చినముషిడివాడలోని శారదాపీఠంలో ఈ నెల 4, 5 తేదీల్లో లోకకల్యాణం కోసం హోమాలు చేయనున్నట్టు పీఠం శ్రీకార్యం ఒక ప్రకటనలో తెలిపింది. పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి పర్యవేక్షణలో పీఠంలోని యాగశాలలో రాజశ్యామల, వనదుర్గ, సుదర్శన, నారసింహ హోమాలు చేయడం జరుగుతుందని, అధిక సంఖ్యలో భక్తులు ఆయా హోమాలలో పాల్గొనవలసిందిగా పీఠం పేర్కొంది.


భానును సత్కరిస్తున్న ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ప్రతినిధులు

స్టీల్‌ప్లాంట్ హెచ్‌ఆర్ ఇన్‌చార్జికి సత్కారం

ఉక్కుటౌన్‌షిప్, మే 2: స్టీల్‌ప్లాంట్ హెచ్‌ఆర్ విభాగం ఇన్‌చార్జిగా, ఎస్సీ, ఎస్టీ సెల్ ఇన్‌చార్జిగా నియమితులైన ఎస్.భానును ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ నాయకులు గురువారం కలిసి అభినందనలు తెలిపారు. ప్లాంట్‌లో సుదీర్ఘకాలం విధులు నిర్వహించిన ఆమె ఇప్పుడు రెండు కీలక బాధ్యతలను స్వీకరించడం ఆనందంగా ఉందని అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొండా తౌడన్న, బయ్యే మల్లయ్యలు పేర్కొన్నారు. కార్మికుల సమస్యలపై అవగాహన కలిగిన వ్యక్తి బాధ్యతలు చేపట్టడం శుభ పరిణామమన్నారు. కార్యక్రమంలో ప్రతినిధులు ఎస్.సత్యనారాయణ, పుల్లారావు, మోహన్‌బాబు, పైడికొండలరావు, సురేశ్, కె.ప్రకాశ్‌రావు, కారు రమణ, సాయిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసర సరకులు అందజేత

అగనంపూడి, మే 2: జీవీఎంసీ 85వ వార్డు పరిధి పెదమడక సర్వహిత చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం పలు పేద కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యావసర సరకులను, వంట సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు గుదే సుశీల గజేంద్రరావు, సలహాదారు పట్టా రామ అప్పారావు మాట్లాడుతూ ఆదపలో ఉన్న నిరుపేదలకు అండగా ఉండడమే తమ ట్రస్టు లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ప్రతినిధులు ఎ.కొండలరావు, ఎస్.గోవిందరావు, పి.కొండలరావు, పి.శ్రీనివాస్, గోవిందరావు, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కుంచుమాంబ అమ్మవారి పండుగ

అక్కిరెడ్డిపాలెం, మే 2: తుంగ్లాం, చుక్కవానిపాలెం పరిసర ప్రాంతాల ప్రజల ఆరాధ్య దేవత కుంచుమాంబ అమ్మవారి పండుగను గురువారం వైభవంగా నిర్వహించారు. వేకువజాము నుంచే పెద్దసంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. సాయంత్రం అమ్మవారి ఘటాలను ఊరేగించారు. కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి, నావన సింహాచలం, కుంచారావు, అప్పలరెడ్డి, రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


భెల్ హెచ్‌పీవీపీ గేటు వద్ద కార్మికులకు కరపత్రాలు అందజేస్తున్న పల్లా శ్రీనివాసరావు

కార్మికుల సంక్షేమంలో ముందుంటాం

టీడీపీ గాజువాక నియోజకవర్గ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు

అక్కిరెడ్డిపాలెం, మే 2: ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణలోనే కాకుండా కార్మికుల సంక్షేమంలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ముందుంటుందని టీడీపీ గాజువాక నియోజకవర్గ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. భెల్ హెచ్‌పీవీపీ వద్ద గురువారం ఆయనను కార్మికులు ఘనంగా స్వాగతించారు. భెల్ గుర్తింపు యూనియన్‌తో పాటు టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో సంస్థ మెయిన్ గేటు వద్ద ఆయన ఎన్నికల ప్రచారం చేపట్టారు. తన విజయానికి అందరూ మద్దతు ఇవ్వాలని కార్మికులను కోరారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే చంద్రబాబు నాయకత్వంలో పారిశ్రామికంగా ఎంతో గుర్తింపు పొందిన గాజువాకను మరింత అభివృద్ధి చేసి నేటి యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భెల్ గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదరిశ శుభాకర్ సాహు, నాయకులు పీవీఎన్ రాజు, కంచిపాటి ప్రకాశ్, రవీంద్రబాబు, శ్రీను, ఎస్‌ఏ నాయుడు, కె.అప్పలరాజు, కనకారావు, తదితరులు పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామి ఆలయంలో 'పల్లా' పూజలు

శ్రీనగర్: గ్రేటర్ 71వ వార్డు పరిధి శ్రీనగర్ సమీపంలోని సుందరయ్య కాలనీలోని అభయాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా స్వామి వారిని టీడీపీ గాజువాక అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు, కూటమి నాయకులు కరణం కనకారావు, పప్పు శంకరరావులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం చేపట్టిన అన్న సమారాధనను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో అరాచకాలనే ఆయుధాలుగా చేసుకుని రావణ సైన్యంలా మారిన వైసీపీని ఎదుర్కొని ప్రజల పక్షాన నిలిచి.. గెలిచేలా చేసి రామరాజ్య స్థాపనకు అవకాశం ఇవ్వాలని హనుమంతుడిని వేడుకున్నానన్నారు. ఆలయానికి వచ్చిన పలువురు భక్తులు పల్లానే విజయం సాధిస్తారని చెప్పడం పట్ల కూటమి నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.

'పల్లా' సతీమణి ప్రచారం

పెదగంట్యాడ: టీడీపీ గాజువాక నియోజకవర్గ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావును గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి లావణ్య పెదగంట్యాడ నిర్వాసిత కాలనీల్లో ఎన్నికల ప్రచారం చేశారు. నీలాపువీధి, అయ్యన్నపాలెం ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి తన భర్తను ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పులి వెంకటరమణారెడ్డి, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు. అలాగే పల్లాను గెలిపించాలంటూ బాలచెరువు, హౌసింగ్ బోర్డు కాలనీ, చినకోరాడ ప్రాంతాల్లో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు ప్రచారం చేశారు.


అభయాంజనేయస్వామి సన్నిధిలో 'పల్లా', తదితరులు


గోపీజనవల్లభస్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న పంచకర్ల రమేశ్‌బాబు

98వ వార్డులో పంచకర్ల ప్రచారం

అత్యధిక మెజారిటీతో గెలిపించవలసింగా ఓటర్లకు విజ్ఞప్తి

వేపగుంట, మే 2: జీవీఎంసీ 98 వార్డులో జనసేన పార్టీ పెందుర్తి నియోజకవర్గ అభ్యర్థి పంచకర్ల రమేష్‌బాబు గురువారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డు పరిధిలోని సాయిమాధవనగర్, భరత్‌నగర్, శ్రీలక్ష్మీనరసింహనగర్ పరిసరాల్లో ఇంటింటికీ వెళ్లి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఇందులో భాగంగా గోపీజనవల్లభస్వామి ఆలయంలో ఆయన పూజలు చేశారు. అనంతరం సిద్ధిలక్ష్మీనగర్, భరత్‌నగర్ కాలనీ వాసులతో ఆయన సమావేశమై ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్నారు.

94 వార్డులో పంచకర్ల సతీమణి ప్రచారం

అలాగే 94వ వార్డు పరిధి ఆర్‌ఆర్‌వీ వెంకటాపురంలో పంచకర్ల రమేశ్‌బాబు సతీమణి మహాలక్ష్మి కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావుతో కలిసి ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించి మేనిఫెస్టో పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పి.నరసింహం, మామిడి దుర్గాప్రసాద్, కిరణ్, కృష్ణ, శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కూటమితోనే సాధ్యం

సబ్బవరం: కూటమి ప్రభుత్వంతోనే బడుగు, బలహీన వర్గాల సంక్షేమం సాధ్యమని జనసేన నాయకుడు పంచకర్ల వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని పెదనాయుడుపాలెంరెడ్డి చెరువు, పెదనాయుడు చెరువుల్లో ఉపాధి కూలీలతో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంతో అన్ని రంగాలు కుదేలయ్యాయన్నారు. అరాచక పాలన సాగిస్తున్న వైసీపీకి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. రమేశ్‌బాబును గెలిపించాలన్నారు.


సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేస్తున్న పంచకర్ల మహాలక్ష్మి

పింఛన్ల కోసం బ్యాంకులకు తరలివచ్చిన లబ్ధిదారులు


ఏపీజీవీబీ బ్యాంకులో లబ్ధిదారులు

కూర్మన్నపాలెం, మే 2: రాష్ట్ర ప్రభుత్వం సామాజిక పింఛన్లను ఈ నెల లబ్ధిదారులకు నేరుగా ఇవ్వకుండా వారి బ్యాంకు అకౌంట్లలో జమ చేయడంతో పెన్షదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఒకటో తేదీ మే డే సెలవు రోజు కావడంతో గురువారం లబ్ధిదారులంతా ఆయా బ్యాంకులకు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. మండుటెండలో నానాపాట్లు పడుతూ వృద్ధులు బ్యాంకులకు చేరుకున్నారు. అయితే చాలామంది వృద్ధులు ఎంతోకాలంగా బ్యాంకు లావాదేవీలు జరపకపోవడంతో వారి ఖాతాలు స్తంభించిపోయాయి. ఇదే విషయాన్ని బ్యాంకుల సిబ్బంది వృద్ధులకు చెప్పడంతో వారంతా ఉసూరోమంటూ ఇళ్ల ముఖం పట్టారు. గతంలో మాదిరిగా నేరుగా తమకు పింఛన్లు ఇస్తే తమకు ఈ ఇబ్బందులు తప్పేవని, ఎండను సూతం లెక్కచేయకుండా వచ్చినా ఫలితం లేకుండా పోయిందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. కావాలనే వైసీపీ ప్రభుత్వం తమను ఇబ్బందులకు గురి చేస్తుందని వాపోయారు. కాగా మరికొందరు కేవైసీలను సమర్పించి తమ ఖాతాలను పునఃప్రారంభించుకున్నారు.

'గాజువాకను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తా'

పెదగంట్యాడ, మే 2: తనను గెలిపిస్తే గాజువాకను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని వైసీపీ నియోజకవర్గ అభ్యర్థి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. పెదగంట్యాడ షాపింగ్ కాంప్లెక్సు ఆవరణలో నియోజకవర్గ ఎస్సీ అసోసియేషన్ గురువారం నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎస్సీ సామాజిక వర్గం అభ్యున్నతికి కృషి చేయడంతో పాటు ఈ ప్రాంత కార్మికులకు అండగా ఉంటానన్నారు. అసోసియేషన్ నాయకుడు గంట్యాడ గురుమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తిప్పల గురుమూర్తిరెడ్డి, చింతలపూడి వెంకట్రామయ్య, ఇంటక్ నాయకుడు మంత్రి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **బాక్ :** జగదాంబ, శ్రీరామ, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), లక్ష్మీ (గాజువాక)
- **ఆ ఒక్కటి అడక్కు :** మెలోడీ, సంగం, కిన్నెర, గోకుల్, ఊర్వశి (కంచరపాలెం), నరసింహ (గోపాలపట్నం), లిఖిత(శ్రీహరిపురం), శ్రీకన్య-2 (గాజువాక), శ్రీకన్య సినీపోలీస్ , దుర్గ, (మధురవాడ).
- **ప్రసన్నవదనం :** శరత్, వెంకటేశ్వర-1, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం),
- **శబరి :** వెంకటేశ్వర.
- **రత్నం :** అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ), నటరాజ్ (పెందుర్తి), సీతారామయ్య (పరవాడ), రాములమ్మ (తగరపువలస)
- **గీతాంజలి మళ్ళీ వచ్చింది :** రమాదేవి, మౌర్య (గోపాలపట్నం), నటరాజ్-2 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)
- **ది ఫ్యామిలీ స్టార్ :** కామేశ్వరి, శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **టిల్లు స్క్వేర్ :** శారద, మోహిని (గాజువాక),
- **గాడ్జిల్లా వర్సెస్ కాంగ్ :** శ్రీవెంకటేశ్వర

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 23, టమాటా 22, వంకాయలు (తెలుపు) 26, వంకాయలు (నలుపు) 16, బెండకాయలు 28, పచ్చిమిర్చి 38, కాకరకాయలు 34, బీరకాయలు 40, ఆనపకాయలు 12, కాలీఫ్లవర్ 30, క్యాబేజ్ 22, క్యారేట్ 30, దొండకాయలు 28, బంగాళా దుంపలు 26, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 34, అల్లం (పాతది) 144, బరబటి 32, ముల్లంగి 42, నిమ్మకాయలు (కిలో) 105, గోరుచిక్కుడు 30, దోస కాయలు 24, వెల్లుల్లి (పెద్దవి) 190, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 80, పొటల్స్ 48, కీరదోస 28, కాప్సికమ్ 54, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 38, చిలగడదుంపలు 36, కంద 60, దేముడు చిక్కుడు 60, కొండఉసిరి 90, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్ద కట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 38, జామకాయలు (కిలో) 40.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	450
విజయనగరం	454
శ్రీకాకుళం	454

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	123
ఫారం ధర	--	143
విత్ స్కిన్	--	256
స్కిన్‌లెస్	--	266

మరికొన్ని సిటీ వార్తలు పేజీ Iలో..

డా.కూటికుప్పలకు లైఫ్ టైమ్ ఎచీవ్‌మెంట్ అవార్డు

కంచరపాలెం, మే 2: ప్రముఖ వైద్యుడు డా.కూటికుప్పల సూర్యారావు దాసరి ఫిల్మ్స్ లైఫ్‌టైమ్ ఎచీవ్‌మెంట్ అవార్డు ఎంపికయ్యారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లో జరిగిన నిర్వహించిన వేడుకల్లో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతుమీదుగా ఈ అవార్డును సూర్యారావు స్వీకరించారు.ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు సూర్యారావు రెండు దశాబ్దాలుగా వైద్యరంగంలో అందిస్తున్న సేవలను కొనియాడారు. అవార్డుల కమిటీ ఛైర్మన్ రాంసత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మరికొందరు ఈ అవార్డులు అందుకున్నారు.


వెంకయ్యనాయుడునుంచి అవార్డు తీసుకుంటున్న సూర్యారావు

సైనిక్ క్యాంప్‌నకు ఎన్‌సీసీ క్యాడెట్స్ ఎంపిక

అక్కయ్యపాలెం, మే 2: గ్రేటర్ 26వ వార్డు ఎన్‌జీజీఓస్ కాలనీలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్‌సీసీ విద్యార్థులు ఎస్‌కే చాందిని, అమలాపురం దినేష్, పిట్టా పవన్ ఆలిండియా తల్ సైనిక్ క్యాంప్‌నకు ఎంపికైనట్టు పాఠశాల ఎన్‌సీసీ ప్రథమ శ్రేణి ఉన్నతాధికారి ఎంఎస్‌వీ విశ్వనాథం తెలిపారు. వీరంతా పెద్దాపురంలో శుక్రవారం జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు.ఈ క్యాంప్ జూన్ 30వ తేదీ వరకూ ఉంటుందని చెప్పారు. ఇందులో విజయం సాధించిన వారికి తిరుపతి, సికింద్రాబాద్, ఢిల్లీ స్థాయి వరకు వెళ్లే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికైన ఎన్‌సీసీ క్యాడెట్స్‌ను యూనిట్ కమాండర్ కల్నల్ అజయ్ కుమార్, పాఠశాల హెచ్‌ఎం బి.లక్ష్మీనరస అభినందించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

అక్కయ్యపాలెం, మే 2: నిర్వహణ పనులు చేపడుతున్నందున శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీఈపీడీసీఎల్ ఈఈ బి.సింహాచలం నాయుడు తెలిపారు. నరసింహనగర్, రైతుబజారు, విద్యుత్‌నగర్, కిరణ్‌పార్క్, గణేష్‌నగర్ ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదన్నారు.


మాట్లాడుతున్న వంశీకృష్ణ, పక్కన విష్ణుకుమార్‌రాజు


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, పక్కన వంశీకృష్ణ

కూటమి అభ్యర్థుల గెలుపునకు సహకరించాలి

» జనసేన అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్

మహారాణిపేట, మే 2: కూటమి అభ్యర్థులకు మద్దతుగా నిలవాలని విశాఖ బార్ అసోసియేషన్ ప్రతినిధులను దక్షిణ నియోజకవర్గ జనసేన అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ కోరారు. గురువారం శ్రీనివాస్ జిల్లా కోర్టులో న్యాయవాదులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవ్యవస్థలో మేధావులు, పెద్దలు... ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను గెలిపించాలని కోరారు. ఎంపీ ఎం. శ్రీ భరత్‌ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా, సమాజంపై అవగాహన ఉన్నవారు తనకు అవకాశం కల్పించాలని కోరారు. నార్త్ అభ్యర్థి విష్ణుకుమార్ రాజు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ, బార్ అసోసియేన్ సభ్యులు పాల్గొన్నారు.

పాస్టర్స్‌తో శ్రీభరత్ భేటీ

ప్రతీ ఒక్కరు కూటమి ప్రభుత్వానికి ఓటు వేసి మైనారిటీల అబివృద్ధిలో బాగస్వామ్యం కావాలని విశాఖ ఎంపీ అభ్యర్థి ఎమ్. శ్రీభరత్ పిలుపునిచ్చారు. గురువారం టీడీపీ కా ర్యాలయంలో పాస్టర్స్‌తో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్టియన్ల పట్ల జగన్‌కు ఎలాంటి ప్రేమ లేదని విమర్శించారు. వైసీపీ నాయకులు క్రిస్టియన్ భూములు దోచుకుని చరిత్ర హీనులుగా మిగిలారని అన్నారు. క్రిస్టియన్ శ్మశానవాటిక సమస్య కోర్టులో ఉన్నా ఇష్టా నుసారంగా చర్యలు తీసుకుంటుందని ఆరోపించారు. ఈ సమావేశంలో దక్షిణ నియోజకవర్గకూటమి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీని వాస్, గండిబాబ్జీ, సీతంరాజు సుధాకర్ , విల్లూరి బాస్కరరావు, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖలో లక్ష ఉద్యోగాలు కల్పిస్తాం: శ్రీభరత్

మహారాణిపేట: విశాఖ ఎంపీగా అవకాశమిస్తే లక్ష ఉద్యోగాలు కల్పిస్తానని టీడీపీ ఎంపీ అభ్యర్థి ఎమ్ శ్రీభరత్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమ, అభివృద్ధి రెండూ సమానంగా అందిస్తామన్నారు. అలాగే, రాష్ట్ర ఆదాయాన్ని పెంచే మార్గాన్ని చూపిస్తామని తెలిపారు. టీడీపీ మంజూరు చేసిన ఇళ్లను అర్హులందరికీ అందజేస్తామని పేర్కొన్నారు. బీసీలకు ఏప్రిల్ నుంచే రూ. 4వేలు పెన్షన్ అం దజేస్తామన్నారు. పోలవరాన్ని పూర్తికి కృషి చేస్తామని తెలిపారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు వల్ల ప్రజల భూమికి భద్రత లేదని అన్నారు. ఈ నేపథ్యంలో ఈ చట్టాన్ని రద్దు చేస్తామని తెలిపారు. విద్యుత్ రేట్లు పెంచమని స్పష్టంచేశారు. గండి బాబ్జీ, నాయకులు పాల్గొన్నారు.

సత్యజిత్‌రే గొప్ప సినీదర్శకులు

సీతంపేట, మే 2: ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో వైజాగ్ ఫిల్మ్ సొసైటీ వ్యవస్థాపక గౌరవ కార్యదర్శి నరప ప్రకాశరావు అధ్యక్షతన అస్కార్ అవార్డు గ్రహీత, భారతరత్న, సినీ దర్శకుడు సత్యజిత్ రే 103వ జయంతిని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆదాయపు పన్ను శాఖ అడిషినల్ కమిషనర్ గోపి కృష్ణ, భరణికాన రామారావు, బెంగాలీ అసోసియేషన్ కార్యదర్శి బర్మన్, ఎంవీవీ గుప్త తదితరులు విచ్చేసి సత్యజిత్ రే చిత్రపటానికి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ సినిమా రంగంలో గర్వించదగ్గ దర్శకులలో సత్యజిత్ రే ఒకరన్నారు. ఆయన చిత్రాలు బెంగాలీలో సినిమాలు తీసినప్పటికీ భాషా భేదం లేకుండా అందరికీ అర్థమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సూరపనేని విజయకుమార్, టి.చిన్నారావు, హుస్సేన్, చాట్ల బాబూరావు రెడ్డి, ఐ. ఈశ్వరరావు, డాక్టర్ బాబ్జీ, అనురాధ పాల్గొన్నారు.

యువత ఓటింగ్‌లో పాల్గొనాలి

సీతంపేట, మే 2: ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నుసద్వినియోగం చేసుకోవాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం పరీక్ష విభాగాల డీన్ ఆచార్య డీవీ ఆర్ మూర్తి పేర్కొన్నారు. ద్వారకానగర్‌లో గల బీవీకే కళాశాలలో భారత ప్రజాసంబంధాల సంఘం (పీఆర్ ఎస్ఐ) విశాఖశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సులో ముఖ్య అతిగా ఆయన మాట్లాడారు. 1962లో దేశ జనాబాల 21.63 కోట్ల మంది ఓటింగ్‌లో పాల్గొనగా, నేడు వారి సంఖ్య 94.5 కోట్లకు చేరిందన్నారు. సామాజిక వేత్త పాలమూరు శేషమాంబ మాట్లాడుతూ ఓటు హక్కు ద్వారా యువత తమ భవిష్యత్తును తీర్చిదిద్దే వారి చేతికి పరిపాలనా అధికారం ఇవ్వవచ్చునన్నారు. పీఆర్ఎస్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పీఎల్‌కే మూర్తి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోకంటే పట్టణాల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ఐ దక్షిణ భారత ఉపాధ్యక్షుడు యుఎస్ శర్మ, విశాఖ శాఖ అధ్యక్షులు ఎంకేపీఎల్ నరసింహం, విజయప్రసాద్, వాగ్దేవి సత్యనారాయణ, ఆధ్యాత్మికవేత్త రాజశేఖర్, ప్రిన్సిపాల్ టి.గోవిందరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆచార్య డీవీఆర్ మూర్తి


వృద్ధురాలితో ముచ్చటిస్తున్న బీజేపీ నాయకులు సునీల్ అగర్వాల్


ప్రచారంలో మహిళలతో విష్ణుకుమార్‌రాజు కుమార్తె శ్యామల దీపిక

విష్ణుకుమార్‌రాజుకు మద్దతుగా ప్రచారం

» ఉత్తరంలో బీజేపీ శ్రేణుల కరపత్రాలు పంపిణీ

అక్కయ్యపాలెం, మే 2 : ఉత్తర నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పి.విష్ణుకుమార్‌రాజు మద్దతుగా ఆయన కుమార్తె శ్యామల దీపిక, అల్లుడు సునీల్ వేర్వేరుగా గ్రేటర్ 44, 45 వార్డుల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. పలు వార్డుల్లో ఉదయం, సాయంత్రం విస్తృత ప్రచారం చేశారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో విష్ణుకుమార్‌రాజును గెలిపించేందుకు కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు కష్టాలు ఉండవన్నారు. ప్రతి ఒక్కరూ సుఖ శాంతులతో జీవిస్తారన్నారు. ఈకార్యక్రమంలో 44వ వార్డు బీజేపీ అధ్యక్షుడు ఎన్. రఘునాద్ తదితరులు పాల్గొన్నారు.

కమలం గుర్తుకు ఓటు వేయాలి

సీతమ్మధార: నీతి నిజాయితీలతో ఎన్నికల్లో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థి విష్ణుకుమార్‌రాజుని కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని బీజేపీ నాయకురాలు, ఆయన కుమార్తె శ్యామల దీపిక ప్రజలకు కోరారు. 25వ వార్డు సీతంపేట, కనకమ్మవారి వీధి, గొల్లవీధి, రెల్లివీధి తదితర వీధుల్లో టీడీపీ వార్డు అధ్యక్షుడు నమ్మి రవికుమార్, జనసేన, బీజేపీ నాయకులతో కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు. కమలం గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆమెకు మహిళలు హారతులిచ్చి స్వాగతం పలికారు. ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ సైకిల్ గుర్తుకువేసి ఆయనను గెలిపించాలని కోరారు. అందరికి తోడుగా అందుబాటులో విష్ణుకుమార్‌రాజుకే ఓటు వేసి గెలిపించుకోవాలని బీజేపీ నాయకులు సునిల్ అగర్వాల్, టీడీపీ 24వ వార్డు అధ్యక్షురాలు బర్ల పద్మలత కోరారు. నక్కవానిపాలెం, క్రాంతినగర్, రేసపువానిపాలెం తదితర ప్రాంతాల్లో ప్రచారం చేపట్టారు.

మద్దిపాలెం: ఉత్తర కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణుకుమార్‌రాజు, విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్‌ను గెలిపించాలని కోరుతూ మద్దిపాలెంలోని పలుకాలనీల్లో జనసేన కన్వీనర్ పసుపులేటి ఉషాకిరణ్, టీడీపీ మాజీ కార్పొరేటర్ పొలమరశెట్టి నర్సకుమారి ప్రచారం చేశారు. జనసేన నాయకులు నీరుకొండ దివాకర్, కవి గోపి, అధికసంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాధవధార; విశాఖ ఎంపీగా ఎం.శ్రీభరత్ విజయం తథ్యమని ఆయన సోదరులు వెంకటరాయుడు, అర్జున్ పేర్కొన్నారు. 51వవార్డులో గురువారం కూటమి పార్టీల ప్రచారంలో ఆయన మాట్లాడారు. మమేకమై కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేశారు. టీడీపీ వార్డు అధ్యక్షులు సనపల.కీర్తి అధ్వర్యంలో జరిగిన ఈ ప్రచారంలో ముందుగా గాంధీనగర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. నాయకులు జాన్, టి.శ్రీనివాసరావు ఉన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

» ఉత్తర నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి కేకే రాజు


అక్కయ్యపాలెంలో ప్రచారం చేస్తున్న కేకే రాజు

అక్కయ్యపాలెం, మే 2: అభివృద్ధి, సంక్షేమమే తన సంకల్పమని వైసీపీ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు అన్నారు. విశాఖ ఎంపీ అభ్యర్థిని బొత్స ఝాన్సీ లక్ష్మితో కలిసి గ్రేటర్ 43వ వార్డులో కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ ఆధ్వర్యంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అక్కయ్యపాలెం, నందగిరినగర్, నరేంద్రనగర్, చెక్కుడురాయి బిల్డింగ్, జగన్నాధపురం ప్రాంతాల్లో పర్యటించారు. ఈ మేరకు ఆయనకు స్థానికులు హారతులిచ్చి స్వాగతించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎన్నికల్లో తాను స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయినా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. అక్కయ్యపాలెం రోడ్ల విస్తరణ పనులు, నాణ్యమైన విద్యుత్ సరఫరాకు సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. 24 గంటల పాటు నీటి సరఫరాకి పనులు సుమారుగా పూర్తి చేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, స్టేట్ మైనారిటీ ఛైర్మన్ జాన్‌వెస్లీ పాల్గొన్నారు.

మురళీనగర్ ; ఎన్‌జీజీఓస్ కాలనీలో జరిగిన ఆత్మీయ సమావేశంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు పాల్గొన్నారు. పార్టీ నాయకులు బి.విజయ్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతు, ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుపై ఓటేసి పార్టీ విజయానికి బాటలు వేయాలని అభ్యర్థించారు. సమావేశంలో మాధవధారకు చెందిన టీడీపీ సీనియరు నాయకుడు కె.వరదరాజులుకి కండువావేసి వైసీపీలోకి ఆహ్వానించారు. ఎన్నికల్లో విజయం కోసం ప్రతి కార్యకర్త శ్రమించాలని వైసీపీ విశాఖ ఎంపీ అభ్యర్థిని బొత్సఝాన్సీ పిలుపునిచ్చారు. గురువారం మురళీనగర్‌లో జరిగిన పార్టీ శ్రేణుల ఆత్మీయ సమావేశంలో ఆమె మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే తైనాల. విజయకుమార్, వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ చంద్రమౌళి, కార్పొరేటర్లు, కార్పొరేషన్ల ఛైర్మన్లు, సచివాలయ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు ఉన్నారు.

హోం ఓటింగ్‌కు పటిష్ట చర్యలు: కలెక్టర్

డాబాగార్డెన్స్, మే 2 : ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జిల్లాలో 85 ఏళ్లు దాటిన వయోవృద్ధులకు, 40శాతం అంగవైకల్యంపైబడిన వారికి ఈ నెల 7, 8వ తేదీల్లో హోం ఓటింగ్ నిర్వహిస్తామని కలెక్టర్ ఎ.మల్లికార్జున తెలిపారు. ఒక వేళ ఆరెండురోజుల్లో ఎవరైనా మిగిలిపోతే 9న మరొకసారి అవకాశం కల్పిస్తామన్నారు.ఫారం 12 డీ ద్వారా ఇప్పటికే బీఎల్ఓలకు దరఖాస్తు అందజేసిన ఓటర్లకు ఈ నెల 7,8 తేదీల్లో ఇంటివద్దే ఏడుగురు అధికారులతో కూడిన బృందం వెళ్లి ఓటింగ్ ప్రక్రియ నిర్వహిస్తుందని పేర్కొన్నారు. అభ్యర్థులు అన్ని విధాలుగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో ఏడీసీ కే.ఎస్.విశ్వనాథన్ విధివిధానాలపై సాంకేతిక అంశాలపై అభ్యర్థులకు అవగాహన కల్పించారు.

రైల్వే కబడ్డీ టోర్నీ విజేతలు ఎలక్ట్రికల్, మెకానికల్

విశాఖపట్నం (స్పోర్ట్సు), మే 2: తూర్పుకోస్తారైల్వే స్పోర్ట్సు అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వాల్తేరు డివిజన్ అంతర్ శాఖల కబడ్డీ చాంపియన్‌షిప్ పోటీలు గురువారం ముగిశాయి. పురుషుల విభాగంలో ఎలక్ట్రికల్ (ఆపరేషన్స్), మహిళల విభాగంలో మెకానికల్ (సీ అండ్ డబ్ల్యు) జట్లు చాంపియన్ ట్రోఫీలను కైవసం చేసుకున్నారు. పురుషుల కేటగిరిలో క్యారేజ్ అండ్ వ్యాగన్స్, మహిళల కేటగిరిలో సివిల్ ఇంజనీరింగ్ శాఖలు రన్నరప్‌గా నిలిచాయి. టోర్నీ ముగింపు కార్యక్రమానికి వాల్తేరు రైల్వే స్పోర్టు ఆఫీసర్ ప్రవీణ్ భాటి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రెడ్డి శ్రీనివాస్, కబడ్డీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


ట్రోఫీ అందిస్తున్న స్పోర్ట్సు ఆఫీసర్

పవన్ సభకు భారీ బందోబస్తు

పూర్ణామార్కెట్, మే 2: పోలీస్ వ్యూహం మధ్య పూర్ణామార్కెట్ దుర్గాలమ్మ గుడి వద్ద జనసేన అధినేత పవన్ కల్యాణ్ బహిరంగ సభ జరిగింది. పోలీసులు భారీ బందోబస్తు, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. నాలుగు రోడ్ల జంక్షన్స్ వద్ద బారికేట్లను ఏర్పాటు చేశారు. స్పెషల్ బెటాలియన్‌తోపాటు నగరలోని పలు పోలీసు స్టేషన్లనుంచి భారీ సంఖ్యలో పోలీస్ బలగాలను సభా ప్రాంగణం వద్దకు తరలించారు.

వైసీపీని సముద్రంలో కలిపేయండి

... 7వ పేజీ తరువాయి

వస్తే భద్రతకు, రక్షణకు, స్వేచ్ఛకు అధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు. ఎవరైనా ఆడపిల్లల జోలికి వెళ్లినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా మోకాళ్ల విరగ్గొట్టి జగదాంబ సెంటర్‌లో నిలబెడతామన్నారు.

విశాఖలో అందమైన రుషికొండకు బోడిగుండు కొట్టించారని, మళ్లీ అటువంటిది తేలేమన్నారు. వైసీపీ నాయకులు సర్క్యూట్ హౌస్, దసపల్లా భూములు, క్రిస్టియన్ భూములు లాక్కున్నారని, తాము అధికారంలోకి వచ్చిన తరువాత వారు కాజేసిన భూములపై ప్రత్యేక కమిషన్ వేసి విచారణ చేయిస్తామని హామీ ఇచ్చారు. గూండాల బెదిరింపులకు భయపడి డబ్బున్నవారు విదేశాలకు వెళ్లిపోతున్నారని, విశాఖలో ఎవరూ అలా వెళ్లాల్సిన అవసరం లేదని, నిలబడి పోరాడాలని, తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. విశాఖ ప్రజల గుండెలకు నిప్పు అంటించి ధైర్యం నింపడానికే వచ్చానన్నారు. స్టీల్‌ప్లాంటు కోసం 32 మంది ప్రాణత్యాగం చేశారని, అలా పోరాటం చేస్తేనే ఏదైనా దక్కుతుందన్నారు. మార్పు కోసం ముందుకురావాలని, ప్రతి ఒక్కరూ ఓట్లు వేయాలని కోరారు.

విశాఖలో వైసీపీ నాయకులు ఇస్లాం బ్యాంక్ ఏర్పాటు చేస్తామని చేయలేదని, రంజాన్ తోఫా రద్దు చేశారని, షాదీ తోఫా లక్ష రూపాయిలు ఇస్తామని ఇవ్వలేదని, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు పంపిణీ చేయలేదని, ఉర్దూ భాషను ప్రోత్సహించలేదని విమర్శించారు. ముస్లింలకు పెన్షన్లు, ఇంటి స్థలాలు ఇస్తామని, రూ.5 లక్షల వడ్డీ లేని రుణం ఇస్తామని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. మత్స్యకారులకు ఉపయోగపడని జీఓ నంబరు 217 రద్దు చేస్తామని, వారికి ఏడాదికి రూ.20 వేలు సాయం చేస్తామని హామీ ఇచ్చారు. అవసరమైన ప్రాంతాల్లో జెట్టీలు నిర్మిస్తామన్నారు. ఈ సభలో టీడీపీ ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్, దక్షిణ అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్, తూర్పు అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబు, ఉత్తరం అభ్యర్థి విష్ణుకుమార్ రాజు, గాజువాక అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు, పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి పెతంకశెట్టి గణబాబు ప్రసంగించారు.

అతీగతీ లేని అదానీ డేటా సెంటర్

... 7వ పేజీ తరువాయి

వైజాగ్ టెక్ పార్క్ లిమిటెడ్ పేరుతో ఒక అనుబంధ కంపెనీని ఏర్పాటుచేసింది. ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్, టెక్నాలజీ బిజినెస్ పార్కు, అందులోనే స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, రిక్రియేషన్ సెంటర్ వస్తాయని వెల్లడించింది. వాక్ టు వర్క్ విధానంలో ఉద్యోగులకు ఆ పరిసరాల్లోనే నివాస గృహాలు నిర్మిస్తామని ప్రకటించింది. అమెరికాకు చెందిన ఎడ్జ్ కనెక్స్ సంస్థతో కలిసి జాయింట్ వెంచర్ కింద ఈ ప్రాజెక్టు చేపట్టింది. కొండపై 200 మెగావాట్ల సామర్థ్యంతో ఒక డేటా సెంటర్, 100 మెగావాట్ల సామర్థ్యంతో మరో డేటా సెంటర్ నిర్మించాల్సి ఉంది.

అదానీకి భూ కేటాయింపు కోర్టు ధిక్కారం

- ఈఏఎస్ శర్మ, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి

అదానీ డేటా సెంటర్‌కు మధురవాడలో 270 ఎకరాలు కేటాయించడం నిబంధనల ఉల్లంఘన కిందకు వస్తుందని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఈఏఎస్ శర్మ పేర్కొన్నారు. పోరంబోకు భూములను రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటు పార్టీలకు కేటాయించకూడదన్నారు. ఈ కేటాయింపు వెనుక రాజకీయ ప్రయోజనాలు ఉన్నాయని, ఇవన్నీ అవినీతి నిరోధక చట్టం కిందకు వస్తాయన్నారు. విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) కొండలను పరిరక్షిస్తూ మాస్టర్ ప్లాన్ తయారు చేయాల్సి ఉండగా..రాజకీయ ఒత్తిళ్లతో వాటిని కూడా ఉపయోగించుకునేలా మాస్టర్ ప్లాన్ తయారు చేసిందని ఆరోపించారు. ఇది పర్యావరణ విఘాతంగా చూడాల్సి ఉందన్నారు. జీవీఎంసీ, జిల్లా యంత్రాంగం కూడా ఈ విషయంలో ప్రేక్షకపాత్ర వహించాయని, కొండను అదానీకి కేటాయించేందుకు సహకరించాయని ఆరోపించారు. అదానీ కొండకు ఐలా హోదా ఇచ్చారని, దీనివల్ల ఆ సంస్థ జీవీఎంసీకి ఎటువంటి పన్నులు చెల్లించదన్నారు. సామాన్య ప్రజల నుంచి ఏడాదికేడాది పన్నులు పెంచి ముక్కుపిండి వసూలు చేస్తున్న జీవీఎంసీ ఏ అధికారంతో అదానీకి మినహాయింపు ఇచ్చిందని శర్మ ప్రశ్నించారు.

ఉద్యోగులు అష్టకష్టాలు

... 7వ పేజీ తరువాయి

సంగతి సరేసరి. ఏడాదికి ఒక్కో ఉద్యోగి 30 సరెండర్ లీవ్‌లు వస్తాయి. వీటిలో 15 వరకు ఎన్‌క్యాష్ చేసుకునే అవకాశం ఉంటుంది. ఆరోగ్యశాఖలో సుమారు వెయ్యి మంది ఉద్యోగులు మూడేళ్లుగా సరండర్ లీవ్ ఎన్‌క్యాష్ చేసుకునేందుకు దరఖాస్తు చేశారు. కానీ ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదు.

రిటైర్మెంట్ బెనిఫిట్స్‌కూ దిక్కులేదు

ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్ అయితే ప్రభుత్వం మొత్తంలో బెనిఫిట్స్ అందించాలి. నిధుల లేమి కారణంగా ఉద్యోగ విరమణ వయసును ప్రభుత్వం పెంచేసింది. దీంతో రెండేళ్లుగా అనేక శాఖల్లో పదవీ విరమణలు లేవు. కానీ ఈ ఏడాది జనవరి నుంచి పదవీ విరమణ చేస్తున్న ఉద్యోగుల సంఖ్య పెరిగింది. వీరంతా రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌కు దరఖాస్తు చేయడం మినహా ప్రభుత్వం నుంచి స్పందన లేదు. సకాలంలో నెలవారీ జీతాలు చెల్లించక, దాచుకున్న డబ్బును కూడా తిరిగివ్వక, ఉద్యోగ విరమణ చేసినా బెనిఫిట్స్ గురించి పట్టించుకోకుండా ఉద్యోగులను ప్రభుత్వం అన్నిరకాలుగా వేధింపులకు గురిచేస్తోందని వారంతా వాపోతున్నారు.

బ్యాంకుల్లో పెన్షన్‌దారుల పాట్లు

... 7వ పేజీ తరువాయి

మాత్రం బ్యాంకుల్లో నగదును జమ చేయడంపై అనేకమంది ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేదో కావాలనే చేస్తున్నట్టుగా ఉందని పలువురు వ్యాఖ్యానించారు.

ఇంటి వద్దే ఇచ్చేలా చూడాలి

- ఒ.రాములమ్మ, దువ్వాడ

ఇంటికొచ్చి పింఛన్లు ఇస్తే ప్రయోజనకరంగా ఉంటుంది. బ్యాంకుకు వెళ్లి తీసుకోవాలంటే మరొక వ్యక్తి సాయం తప్పనిసరిగా తీసుకోవాలి.పింఛన్ కోసం ఇలా ఎండలో తిప్పడం సరికాదు. ఇళ్లవద్దే పింఛన్ ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

నేటినుంచి మనోవికాస శిక్షణ శిబిరం

డాబాగార్డెన్స్, మే 3: శ్రీ గీతా ప్రచార సమితి ఆధ్వర్యంలో గీతాభవన్‌లో 21వ మనోవికాస శిక్షణ శిబిరం మే 3 నుంచి 10 రోజుల పాటు నిర్వహించనున్నట్లు అధ్యక్షులు చావలి విశ్వేశ్వరరావు, ఛైర్‌పర్సన్ డి.కనకవల్లి తెలిపారు. ధ్యానం, గీతా పారాయణం, దేశభక్తిపాటలు, చిత్రలేఖనం అంశాలపై శిక్షణ ఉంటుందన్నారు.



చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న శివాజీ

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

మధురవాడ, మే 2 : కూటమి ప్రకటించిన మేనిఫెస్టో రాష్ట్ర అభివృద్ధికి సూచక అని టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ అన్నారు. గురువారం టీడీపీ నాయకులు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ సంయుక్తంగా రూపొందించిన మేనిఫెస్టో అన్నివర్గాల ప్రజల ఆశలు తీర్చేదిలా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోటేశ్వరరావు, మురళీ, లక్ష్మీ, లీలా, భారతి, మహాలక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.

ఖైదీలకు ప్రతిరోజూ మజ్జిగ పంపిణీ

ఆరిలోవ, మే 2 : ఎండల తీవ్రత నేపథ్యంలో కేంద్ర కారాగారంలో ఉన్న ఖైదీలకు ప్రతిరోజూ 250 మిల్లీలీటర్ల మజ్జిగ అందజేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినట్టు జైలు సూపరింటెండెంట్ ఎస్. కిశోర్‌కుమార్ తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జైలులో ఉన్న 1800 మంది ఖైదీలకు వేసవి అంతా మజ్జిగ పంపిణీ చేస్తామన్నారు.

'సీపీఐ నేత సింగన్న సేవలు మరువలేం'

మధురవాడ, మే 2 : మధురవాడ పరిసర ప్రాంతాల అభివృద్ధితో పాటు చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉన్నతికి సీపీఐ నేత నాగోతి సింగన్న చేసిన సేవలు మరువలేనివని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. గురువారం మధురవాడ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నాగోతి సూర్యప్రకాశరావు (సింగన్న) జ్ఞాపకార్థం నగరంపాలెంరోడ్డులో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడికి సన్మానం

ఆనందపురం, మే 2 : మండలంలోని ఎల్‌వీ పాలెం గ్రామానికి చెందిన బమ్మిడి సూర్యనారాయణ భీమిలి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఎన్నిక కావడంతో గురువారం స్థానికులు ఆయన్ను ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి నమ్మి సూరిబాబు, గణేష్, లొడగల సురేష్, లొడగల నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ సేవలు

వెంకోజీపాలెం, మే 2 : రాష్ట్ర ప్రభుత్వం ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ సేవలను ఆన్‌లైన్ ద్వారా అందుబాటులో ఉంచినట్టు ఏయూ యూఈబి, జీబీ డిప్యూటీ చీఫ్ కె. దొరబాబు తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటివరకు ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ రెన్యువల్, అప్డేషన్ తదితర సేవలు కోసం కార్యాలయాలకు వెళ్లి పొందేవారు.ఇకపై ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చునని చెప్పారు.

'కష్టాలను ధైర్యంగా ఎదుర్కోవాలి'

వెంకోజీపాలెం, మే 2 : యువత ఆత్మహత్యలకు పాల్పడకుండా కష్టాలు ఎదురైనప్పుడు ధైర్యంతో ముందుకు సాగాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్ అన్నారు. గురువారం ఏయూ రిజిస్ట్రార్ క్యాంప్ కార్యాలయంలో ఆత్మహత్యల నివారణ కమిటీ రాష్ట్ర చైర్మన్, సైకాలజిస్టు డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ పదేళ్లుగా ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తూ 28 మందిని కాపాడడం అభినందనీయమని చెప్పారు.

పది మంది వలంటీర్ల రాజీనామా

పద్మనాభం, మే 2 : మండలంలో రెండు గ్రామాలకు చెందిన పది మంది వలంటీర్లు రాజీనామా చేశారు. ఈమేరకు వారు ఎంపీడీఓ శైలజకు రాజీనామా పత్రాలను అందజేశారు. విలాస్ఖాన్‌పాలెం, కోరాడ గ్రామాలకు చెందిన వలంటీర్లు ఈ రాజీనామాలు చేశారు.

సినిమా గైడ్

- **రత్నం :** జగదాంబ, శరత్, శ్రీరామ, గోకుల్, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య-2 (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ), నటరాజ్ (పెందుర్తి), సీతారామయ్య (పరవాడ), రాములమ్మ (తగరపువలస)
- **గీతాంజలి మళ్ళీ వచ్చింది :** శ్రీకన్య, రమాదేవి, ఊర్వశి (కంచరపాలెం) మౌర్య (గోపాలపట్నం), హెవెన్-3 (గోపాలపట్నం), నటరాజ్-2 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)
- **ది ఫ్యామిలీ స్టార్ :** కామేశ్వరి, శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **టిల్లు స్క్వేర్ :** మెలోడి, శారద, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), తాతా (తగరపువలస)
- **గాడ్జిల్లా వర్సెస్ కాంగ్ :** శ్రీవెంకటేశ్వర, లక్ష్మీకాంత్ (గాజువాక)
- **మంజుమ్మెల్ బోయ్స్ :** సంగం, వెంకటేశ్వర, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), మోహిని (గాజువాక)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 23, టమాటా 22, వంకాయలు (తెలుపు) 26, వంకాయలు (నలుపు) 16, బెండకాయలు 28, పచ్చిమిర్చి 38, కాకరకాయలు 34, బీరకాయలు 40, ఆనపకాయలు 12, కాలీఫ్లవర్ 30, క్యాబేజ్ 22, క్యారెట్ 30, దొండకాయలు 28, బంగాళా దుంపలు 26, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 34, అల్లం (పాతది) 144, బరబటి 32, ముల్లంగి 42, నిమ్మకాయలు (కిలో) 105, గోరుచిక్కుడు 30, దోస కాయలు 24, వెల్లుల్లి (పెద్దవి) 190, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 80, పొటల్స్ 48, కీరదోస 28, కాప్సికమ్ 54, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 38, చిలగడదుంపలు 36, కంద 60, దేముడు చిక్కుడు 60, కొండఉసిరి 90, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 3, పాలకూర (కట్ట) 3, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 38, జామకాయలు (కిలో) 40.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)	
విశాఖపట్నం	450
విజయనగరం	454
శ్రీకాకుళం	454

చికెన్ ధరలు

బ్యాగ్		
రైతు ధర	--	123
ఫారం ధర	--	143
విత్ స్కిన్	--	256
స్కిన్‌లెస్	--	266

మరికొన్ని సిటీ వార్తలు పేజీ I లో..



ప్రచారంలో గంటాకు వల, బుట్టను బహూకరించిన మత్స్యకారులు

చంద్రబాబు పాలనతోనే సంక్షేమం

- భీమిలి కూటమి అభ్యర్థి గంటా
- పట్టణంలో విస్తృతంగా ప్రచారం



ముస్లిం మత పెద్దలతో గంటా శ్రీనివాసరావు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న గంటా శ్రీనివాసరావు

భీమునిపట్నం, మే 2 : అంధకారంలో ఉన్న రాష్ట్రానికి చంద్రబాబు పాలన అత్యంత అవసరమని భీమిలి అసెంబ్లీ కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఆయన పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని రంగాల్లోనూ రాష్ట్రాన్ని తిరగమనంలో పడేసి అభివృద్ధిని 20 ఏళ్ల వెనక్కి తీసుకెళిన జగన్‌మోహన్‌రెడ్డికి గుడ్ బై చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అధమ స్థాయికి చేరిన రాష్ట్రాభివృద్ధిని గాడిలో పెట్టాలంటే అనుభవజ్ఞులైన చంద్రబాబు నాయకత్వం అవసరమని ప్రజలు గ్రహించారని, అందుకే రాష్ట్రవ్యాప్తంగా కూటమి అభ్యర్థులకు మద్దతు పలుకుతున్నారని చెప్పారు. అన్ని వర్గాలను ఇబ్బందులకు గురి చేసిన జగన్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు, కార్పొరేటర్లు గంటా అప్పలకొండ, గాడు చిన్నికుమారి లక్ష్మి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, 3వ వార్డు పార్టీ నాయకులు గొలగాని నరేంద్రకుమార్, పెంటపల్లి యోగేశ్వరరావు, మారోజు సంజీవ్‌కుమార్, కాసరపు నాగరాజు, కనకల అప్పలనాయుడు, వియ్యపు పోతురాజు, 4వ వార్డు టీడీపీ అధ్యక్షుడు పాసి నర్సింగరావు, గరికిన కింగ్, పాసి త్రినాథ్ కుమార్, శీరపు రమణ, బీజేపీ నియోజకవర్గ కన్వీనరు కంటుభుక్త రామానాయుడు, పట్టణ అధ్యక్షురాలు కె. సునీత, జనసేన నియోజకవర్గం ఇన్‌ఛార్జి పంచకర్ల సందీప్, వాసుపల్లి అనిల్‌కుమార్, శతపతి మంగాదేవి పాల్గొన్నారు.

పరిశ్రమలను తరిమేస్తుంటే ఉద్యోగాలెలా వస్తాయి

ప్రజలను వంచించిన జగన్ చరిత్రలో మోసపు రెడ్డిగానే మిగిలిపోతారని గంటా విమర్శించారు. చిన్నబజారు, కృష్ణాకాలనీలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాలేదని విమర్శించారు. పైగా వస్తున్న పరిశ్రమలను తరిమేశారని దుయ్యబట్టారు. యువత ఉద్యోగాలు లేక ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ముఖ్యమంత్రి అంటే ప్రజల అవసరాలు తెలుసుకుని పాలన చేయాలన్నారు.చంద్రబాబుకు సంపద సృష్టించడం తెలుసునన్నారు.

ముస్లింల సమస్యల పరిష్కారానికి కృషి

టీడీపీ మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి వుందని గంటా శ్రీనివాసరావు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన నియోజకవర్గంలోని ముస్లిం పెద్దలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ముస్లింల సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వ హయాంలో చేసిన పథకాలను గుర్తు చేశారు. మళ్లీ టీడీపీ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని, ముస్లింల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో నియోజవకవర్గ ముస్లిం సంఘం అధ్యక్షుడు షేక్ అన్వర్ హుస్సేన్, నాయకులు బషీర్, షేక్ యాసిన్, షేక్ హుస్సేన్,తగరపువలస, మధురవాడ, కొమ్మాది, ఎల్లపువానిపాలెం, తదితర ప్రాంతాల ముస్లింలు పాల్గొన్నారు. గంటా విజయానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

'మన పోరాటం' పోస్టర్ ఆవిష్కరణ

ఎంవీపీ కాలనీ : వైసీపీ పాలనపై మన పోరాటం ఆడియో సీడీ పోస్టర్‌ను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం ఎంవీపీ కాలనీలోని తన నివాసంలో ఆవిష్కరించారు. తెలుగు శక్తి అధ్యక్షుడు బీవీ రామ్ ఆధ్వర్యంలో శనివారం వైసీపీ ప్రజా కంటక పాలనపై పాటలు విడుదల చేయనున్నారు. ఈనేపథ్యంలో గంటా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోడెపూడి దొరబాబు, వంశీ, పరమేశ్వరరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం : మండలంలోని గండిగుండం, రామవరం, భీమన్నదొరపాలెం పంచాయతీల్లో గంటా శ్రీనివాసరావు తన యుడు రవితేజ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆయా గ్రామాల్లో ఉపాధి కూలీలతో సమావేశమయ్యారు. అలాగే 2వ వార్డు జీరుపేటకు చెందిన ఆర్మీ ఉద్యోగి జీరు త్రినాథరెడ్డి మృతి చెందడంతో కుటుంబాన్ని పరామర్శించారు.



పాత మధురవాడలో స్థానికులతో మాట్లాడుతున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు

అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ వైసీపీ

భీమిలి అభ్యర్థి ముత్తంశెట్టి



శ్రీనివాసరావుకు హారతి పడుతున్న మహిళలు

మధురవాడ, మే 2 : వైసీపీ పాలనతోనే ప్రజా సంక్షేమం సాధ్యమని ఆ పార్టీ భీమిలి అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఐదేళ్లలో తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. గురువారం ఆయన ఏడో వార్డులోని పాత మధురవాడ మెట్ట,దివ్యాంగుల కాలనీ, వుడా కాలనీ, గాంధీ బొమ్మ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏడో వార్డులో కోట్లాది రూపా యలతో పార్కులు, రహదారులు, తాగునీరు, కాలువలు వంటి మౌలిక సదుపాయాలు కల్పించామని చెప్పారు. వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయ డంతో పాటు రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, బొత్స ఝాన్సీనిఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పోతిన శ్రీనివాసరావు, రాజేశ్వరి, పిల్లా సూరిబాబు, పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, నాగభూషణ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు వల్లే పింఛన్ల పంపిణీలో జాప్యం

కొమ్మాది : సామాజిక పింఛన్ల పంపిణీలో జాప్యానికి చంద్రబాబునాయుడే కారణమని ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆరోపించారు. గురువారం ఆయన మారికవలసలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పింఛ న్లు వలంటీర్ల ద్వారా పంపిణీ చేయకుండా అడ్డుకుని చంద్రబాబు వారి ఉసురుపోసుకున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్ అమలు చేయగలిగే హామీలను మాత్రమే మేనిఫెస్టోలో పెట్టారని, చెప్పింది చేయ డం ఆయన నైజమని అన్నారు. వైసీపీ పాలనలో ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారని చెప్పారు. ముఖ్యమంత్రి పూర్తిగా పేదల పక్షపాతి అని, పేదల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతిపక్షాలు అనేక అబద్ధాలతో సాధ్యం కాని హామీలతో ప్రజల వద్దకు వచ్చి మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని వారిని తిప్పి కొట్టాలని కోరారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఎమ్మెల్యేగా తనను,ఎంపీగా బొత్స ఝాన్సీని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. భీమిలి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టానని, మరోసారి అవ కాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ

భీమునిపట్నం (రూరల్) : త్రైత సిద్ధాంత ప్రబోధ సమితి ఆధ్వర్యంలో రూపొందించిన తెలుగు క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ముత్తంశెట్టి గురువారం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సమితి ప్రతినిధి త్రినాథరావు, గౌతం, శివకుమార్, కృష్ణ, సూరప్పడు పాల్గొన్నారు.



మారికవలసలో ఇంటింటా ప్రచారం చేస్తున్న అవంతి



15వ వార్డులోని జేఆర్ నగర్‌లో కూటమి నాయకులతో కలిసి ప్రచారం చేస్తున్న ప్రతాప్ రుద్ర

వెలగపూడితోనే 'తూర్పు' అభివృద్ధి

ప్రచారంలో సుజన, ప్రతాప్ రుద్ర



16వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న సుజన

వెంకోజీపాలెం, మే 2 : తూర్పు నియోజకవర్గం కూటమి అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబును నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన తనయుడు ప్రతాప్ రుద్ర కోరారు. గురువారం ఆయన కూటమి నాయకులతో కలిసి 15వ వార్డు జేఆర్‌నగర్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటుతోనే ప్రజా సంక్షేమం సాధ్యమన్నారు.రాష్ట్రం, నగరం అభివృద్ధి చెందాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం కాలనీ అసోసియేషన్ సభ్యులతో మాట్లాడి, సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు టీడీపీ అధ్యక్షుడు బుగత సత్యనారాయణ, మళ్ల రవికుమార్, సీహెచ్ గోవింద్, జి. అప్పన్న తదితరులు పాల్గొన్నారు. అలాగే వెలగపూడి సతీమణి సుజన 16వ వార్డులోని పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. గడప గడపకు వెళ్లి బాబు సూపర్ సిక్స్‌తో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వార్డు అధ్యక్షుడు నారు గోపి, ముగడ వాసు, పల్లా ఉమారాణి, మొల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరిలోవ : కూటమి అభ్యర్థులు వెలగపూడి రామకృష్ణబాబును ఎమ్మెల్యేగా, శ్రీభరత్‌ను ఎంపీగా గెలిపించాలని పదో వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి ఓటర్లను కోరారు. ఆమె టీడీపీ నాయకులతో కలిసి ఎస్ఐజీ నగర్‌లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు టీడీపీ అధ్యక్షుడు గాడు అప్పలనాయుడు, రమణి, ధనలక్ష్మి, రాజేష్ పాల్గొన్నారు.

అంధ విద్యార్థికి ఆర్థిక సాయం

సిరిపురం, మే 2 : ఏయూ లా కళాశాల విద్యార్థి దుర్గారావుకు ఉన్నత విద్యాభ్యాసం కోసం రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ డైరెక్టర్స్ ఆశాజాస్తి, కరుణ రూ. 1.50 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గారావు మనోధైర్యం అందరికీ స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఆర్‌సీవీసీ ప్రతినిధుల ద్వారా సమాచారం తెలుసుకుని తనను కలిసి వెంటనే చెక్కు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఎన్ శ్రావణి, ప్రెసిడెంట్ ఆర్‌టీఎన్ శివశోభన్, సుధా, ధర్మేంద్ర, ఆర్‌టీఎన్ వీ.ఎస్.రాజు పాల్గొన్నారు.

స్వతంత్ర అభ్యర్థికి గాజు గ్లాసు గుర్తు

పద్మనాభం, మే 2 : భీమిలి అసెంబ్లీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉన్న పద్మనాభం గ్రామానికి చెందిన బుగత రాముకు గాజు గ్లాసును గుర్తుగా కేటాయించారు. గాజు గ్లాసు గుర్తుపై జనసేన హైకోర్టులో పిటిషన్ వేయడంతో అతనికి వచ్చిన గుర్తును రిటర్నింగు అధికారి బుధవారం వరకు హోల్డ్‌లో పెట్టారు. హైకోర్టు తీర్పు మేరకు ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు ఇవ్వడంతో ఆర్‌ఓ గురువారం గాజు గ్లాసు గుర్తుపై ప్రచారం చేసుకోవడానికి అనుమతి ఇచ్చారు. దీంతో ఆయన ప్రచార వాహనాలు, కరపత్రాలు సిద్ధం చేసుకొని ప్రచారానికి సిద్ధమయ్యాడు. మొదటి నుంచీ జనసేనలో ఉన్న ఆయన కొంతకాలంగా ఆ పార్టీకి దూరంగా ఉన్నారు.

ఓటు హక్కుపై దివ్యాంగుల అవగాహన ర్యాలీ

పెదవాల్తేరు, మే 2 : లాసన్స్ బే కాలనీలోని హిడెన్ స్ప్రౌట్స్ మానసిక దివ్యాంగ పిల్లలు ఓటుహక్కుపై అవగాహన కల్పిస్తూ గురువారం ర్యాలీ నిర్వహించారు. ఓటు ఉపయోగాలు, ఓటు హక్కును వివరించే ప్లకార్డులు పట్టుకుని పెదవాల్తేరులోని మానసిక పాఠశాల నుంచి ఉషోదయ మీదుగా ఎంవీపీ కాలనీ వరకు ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకుడు కండిపిల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలని, ఓటు అన్నది ప్రజల హక్కు అన్నారు. కార్యక్రమంలో పద్మావతి, కల్పన, రాజు, భారతి, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

వెంకోజీపాలెం, మే 2 : మద్దిలపాలెం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవీ జేఆర్‌నగర్ ఫీడర్ నిర్వహణ పనుల దృష్ట్యా శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నాం 12 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్టు జోన్ -1 ఈఈ సింహాచలంనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. జేఆర్ నగర్, ఇసుకతోట, లాసన్స్ ప్రాంతం, ఇసుకతోట సిగ్నల్ పాయింట్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించాలని సూచించారు.



పెదవాల్తేరులోని ఆదర్శనగర్‌లో మహిళకు కరపత్రం అందిస్తున్న ఎంవీవీ సత్యనారాయణ

ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తా : ఎంవీవీ



ఎంవీవీకి హారతి స్తున్న మహిళ

పెదవాల్తేరు, మే 2 : రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం జగన్ పాలనతోనే సాధ్యమని తూర్పు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. గురువారం ఆయన 17వ వార్డు పెదవాల్తేరులోని ఆదర్శనగర్‌లో కార్పొరేటర్ గేదల లావణ్య నాగరాజుతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుల మతాలకతీతంగా, పార్టీలకు, వర్గాలకతీతంగా కష్టంలో ఉన్న ప్రతిఒక్కరికి లబ్ధి చేకూర్చడమే వైసీపీ ప్రభుత్వం లక్ష్యం అన్నారు. మాట తప్పని మడం తిప్పని ముఖ్యమంత్రి జగన్ అని, జెండాలు, పార్టీలు చూడకుండా అర్హులందరికీ సమ న్యాయం చేశారని కొనియాడారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైసీపీ ప్రభుత్వానికి మరో అవకాశం ఇవ్వాలని కోరారు. ఎన్నికలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నగర కార్యదర్శి పివినారాయణ, జేసీఎస్ కన్వీనర్ పీలా ప్రేమ్‌కిరణ్, నండూరి సుబ్రహ్మణ్యం, నీలా రెడ్డి, లక్ష్మణ్, సత్యవతి, కళావతి చంద్రిక, తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు ఊపిరిని ఆపాలనుకున్న ప్రభుత్వాలకు బుద్ధి చెబుతాం

కూర్మన్నపాలెం, మే 2 : ఉక్కు కర్మాగారం ఊపిరిని ఆపాలనుకున్న ప్రభుత్వాలకు ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు హెచ్చరించారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 1,175వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా కమిటీ నాయకుడువరసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉక్కు ఊపిరిని ఆపేయాలనే కుట్రతో అదానీ గంగవరం పోర్టులో ఇరవై రోజుల పాటు సుమారు రెండు లక్షల టన్నుల కోకింగ్ కోల్, లైమ్‌స్టోన్, విదేశాల నుంచి దిగుమతి చేసిన బొగ్గును దిగ్బంధించినా నిమ్మకు నీరెత్తినట్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరించాయని, రాష్ట్ర హైకోర్టు దిశానిర్దేశం చేస్తే కానీ అతీగతీ లేదన్నారు. విశాఖ ఉక్కు తెలుగోడి హక్కంటూ మన ఓటు ద్వారా మరో సారి రాజకీయ నాయకులకు తెలియజేద్దామన్నారు. కమిటీ చైర్మన్ ఆదినారాయణ మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీసీహెచ్ వెంకటేశ్వర్లు, దినేశ్, కామేశ్, శ్రీనివాస్, రామ్మోహన్ కుమార్, నరేంద్ర, పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం

మధురవాడ, మే 2 : కూటమి పాలనతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పలువురు నాయకులు పేర్కొన్నారు. గురువారం ఏడో వార్డులోని మిథిలాపురి వుడా కాలనీ, ఎల్ఐజీ గృహ సముదాయాల్లో టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి పిళ్ళా వెంకటరావు ఆధ్వర్యంలో కూటమి నాయకులు ప్రచారం చేశారు. ఎన్నికల్లో భీమిలి అభ్యర్థి గంటా శ్రీనివాసరావును, ఎంపీ అభ్యర్థి శ్రీభరత్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కానూరి అచ్చుతరావు, మండా రమేష్, నాగోతి సూర్యప్రకాశరావు, పోతిన నాయుడు, నాగోతి శివాజీ, నాగోతి నరసింహనాయుడు పాల్గొన్నారు.

పద్మనాభం (రూరల్) : చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల వల్ల అన్ని వర్గాలకు మేలు జరుగు తుందని మాజీ ఎంపీపీ కాళ్ల పద్మ, నగేష్ కుమార్ అన్నారు. గురువారం సాయంత్రం వారు మద్దిలో గంటాకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.

కొమ్మాది : కూటమి అభ్యర్థులు గంటా శ్రీనివాసరావు, శ్రీభరత్‌కు మద్దతుగా శ్రీభరత్ కుటుంబ సభ్యుడు డాక్టర్ శ్రీనివాస్ పీఎంపాలెంలోని లక్ష్మీవానిపాలెంలో ప్రచారం చేశారు. ఆయనతో పాటు గొరె గురునాథ్, దాసరి శ్రీనివాస్, రెడ్డి సత్యనారాయణ ఉన్నారు. అలాగే 5వ వార్డు కార్పొరేటర్ హేమలత సాయిరాంకాలనీలో ప్రచారం చేశారు.

సూపర్ సిక్స్‌తో పేదలకు ఎన్నో ప్రయోజనాలు

పెదవాల్తేరు : వైసీపీ పాలనలో రాష్ట్ర భవిష్యత్తు పూర్తిగా నాశనమైందని, చంద్రబాబుతోనే మళ్లీ అభివృద్ధి సాధ్యమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చోడే వెంకట పట్టాభిరామ్ అన్నారు. పెదవాల్తేరు, ఆదర్శనగర్ ప్రాంతాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసీపీకి ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

ఉండేది ఇక్కడ... ఓటు అక్కడ!

మీకు తెలుసా!

జీవీఎంసీ 77వ వార్డులో సగం విశాఖ పట్నం జిల్లా, మరో సగం అనకాపల్లి జిల్లా పరిధిలో ఉంది. జిల్లాల పునర్విభజనలో పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఓ జిల్లాగా ప్రకటించారు. అయితే విలీన పంచాయతీలను మాత్రం విశాఖ జిల్లాలోనే ఉంచారు. ఈ ప్రాంతంలోని ఓటర్లు పెందుర్తి అసెంబ్లీకి, అనకాపల్లి పార్లమెంట్‌కు ఓటు వేయాల్సి ఉంటుంది.కానీ నివసించేది మాత్రం విశాఖపట్నం జిల్లా, పెదగంట్యాడ మండలం. ఈ ప్రాంతం మొత్తం గాజువాక జోనల్ పరిధి. 77వ వార్డులోనే ఉంటుంది.

● ఉక్కుటౌన్‌షిప్

నమ్మించి... మోసం

జగన్‌పై నిరుద్యోగుల ఆగ్రహం

వేదిక



(ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం)

రానున్న ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు నిరుద్యోగ యువతీయువకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గడిచిన ఐదేళ్లలో తమకు వైసీపీ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందన్న భావన ఎక్కువమందిలో కనిపిస్తోంది. మెగా డీఎస్సీకి నోటిఫికేషన్ ఇస్తామని, ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులన్నింటినీ భర్తీ చేస్తామని పాదయాత్ర సమయంలో, గత ఎన్నికల ముందు హామీ ఇచ్చిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత వాటి గురించి పట్టించుకోలేదన్న అభిప్రాయాన్ని నిరుద్యోగులు వ్యక్తంచేస్తున్నారు. ఏ పార్టీ అయినా సరే...తమను కనీసం ఓటర్లుగా అయినా గుర్తించాలని నిరుద్యోగులు కోరుకుంటున్నారు.

- మెగా డీఎస్సీ, ఏటా జాబ్ క్యాలెండర్, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టు భర్తీకి 2019 ఎన్నికల సమయంలో జగన్ హామీ
- ఒక్కటీ నెరవేర్చలేదంటున్న నిరుద్యోగులు
- నోటిఫికేషన్ కోసం ఐదేళ్ల పాటు కళ్లు కాయలు కాసేలా ఎదురుచూశామంటూ ఆవేదన
- ఇచ్చిన హామీ నిలబెట్టుకునే వారికి ఈసారి ఓటు వేస్తామంటున్న యువత
- ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేటు రంగంలో కూడా అవకాశాలు కల్పించాలని డిమాండ్



ఏటా ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను భర్తీ చేయడంతోపాటు ఉపాధి మార్గాలను చూపించాలని డిమాండ్ చేస్తున్నారు. నిరుద్యోగులకు సంబంధించి ప్రత్యేక ప్రణాళికను విడుదల చేయాలని అడుగుతున్నారు. ప్రభుత్వ శాఖలతో పాటు ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పించాలని అందుకు అనుగుణంగా విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసినట్టయితే నిరుద్యోగుల సంఖ్యను తగ్గించడానికి అవకాశం ఉంటుందని ఉపాధ్యాయ పోస్టుకు ప్రిపేరవుతున్న రామలక్ష్మి అనే యువతి తెలిపింది. నిరుద్యోగులకు మేలు చేస్తామన్న పార్టీకే వచ్చే ఎన్నికల్లో ఓటేస్తామని రాజేష్ అనే నిరుద్యోగి పేర్కొన్నాడు. మోసపూరిత హామీలు ఇచ్చే పార్టీలకు తగిన బుద్ధి చెబుతామన్నాడు.

ఏటా పోస్టులు భర్తీ చేయాలి..

ప్రభుత్వ శాఖల్లోని ఖాళీలు ఏటా భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ నిరుద్యోగ యువత నుంచి వినిపిస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను...తరువాత విస్మరిస్తున్నారని, అలా చేయకుండా అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని అమలు చేయాలని పోలీస్ శాఖలో పోస్టు కోసం సిద్ధమవుతున్న తరుణ్ పేర్కొన్నారు. గడిచిన ఐదేళ్లలో నోటిఫికేషన్ల కోసం ఎదురుచూసి కళ్లు కాయలు కాశాయని ఆవేదన వ్యక్తంచేశాడు. ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు పరిశ్రమలు, ఐటీ, ఇతర రంగాల్లోనూ యువతకు ఉపాధి అవకాశాలు లభించేలా ప్రణాళికతో వ్యవహరించాలని, అప్పుడే నిరుద్యోగం తగ్గుముఖం పడుతుందని ఎంవీపీ కాలనీకి చెందిన రాజు అనే యువకుడు పేర్కొన్నాడు. స్వయం ఉపాధి మార్గాల వైపు వెళ్లాలనుకునే నిరుద్యోగ యువతకు ప్రభుత్వాలు అండగా ఉండాలని, ఈ మేరకు సబ్సిడీతో కూడిన రుణాలను అందించాలని లక్ష్మణ్ అనే యువకుడు అభిప్రాయపడ్డాడు.

ఇప్పటికే నిర్ణయం తీసుకున్నాం



నిరుద్యోగుల గురించి ఆలోచించే ప్రభుత్వాలు రావాలి. ఎన్నికల ముందు యువతకు ఎన్నో చేస్తామని చెబుతుంటారు. ఆ తరువాత మరిచిపోతుంటారు. ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమయ్యే వారి కోసం ఏడాదికి ఒకసారైనా నోటిఫికేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. ప్రిపరేషన్ సమయంలో ఆర్థిక భరోసా కల్పించేలా నిరుద్యోగ భృతి ఇవ్వడం వల్ల కొంత మేలు కలుగుతుంది. వచ్చే ఎన్నికల్లో నిరుద్యోగులకు మేలు చేస్తామనే పార్టీలపక్షానే ఉంటాం. ఇప్పటికే నిర్ణయం తీసుకున్నాం.

- ఎంఏ నాయుడు, విశాఖపట్నం

ఉద్యోగాలు ఇస్తామనే పార్టీలను గెలిపిస్తాం



అధికారంలోకి వస్తే ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఐదేళ్ల క్రితం జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. అలాగే ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తామన్నారు. ఆ క్యాలెండర్ ఎప్పుడు విడుదల చేస్తారా...అని ఎదురుచూస్తూనే ఉన్నాం. నేటికీ దానిని నెరవేర్చలేకపోయారు. టీడీపీ, జనసేన మేనిఫెస్టోలో డీఎస్సీ ప్రకటనతో పాటు ఉద్యోగాలు భర్తీచేస్తామని ప్రకటించడం సంతోషంగా ఉంది. ఉద్యోగాలు వచ్చేంత వరకు నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటించడం ఆనందంగా ఉంది. అటువంటి పార్టీలను అధికారంలోకి తీసుకువస్తే భవిష్యత్తు బాగుంటుందని భావిస్తున్నాం.

-ఎం.క్రాంతికుమార్, అనకాపల్లి

యువత మార్పు కోరుకుంటుంది



గడచిన ఐదేళ్లలో రాష్ట్రం అభివృద్ధి విషయంలో బాగా వెనుకబడింది. యువతకు ఉద్యోగ అవకాశాలు లేదు. ఎన్నికల సమయంలో సీఎం జగన్ ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్, జాబ్ క్యాలెండర్, ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీ హామీలు అమలుకు నోచుకోలేదు. రాష్ట్రానికి రాజధాని ఏదీ అంటే చెప్పలేని పరిస్థితిలో ప్రజలు ఉన్నారు. అందుకే ప్రజలు, యువత రాష్ట్రంలో మార్పు కోరుకుంటుంది.

- కురచా శివకుమార్, నర్సీపట్నం

వైసీపీ ప్రభుత్వం నిరుద్యోగులను మోసంచేసింది



వైసీపీ ప్రభుత్వం నిరుద్యోగులను నమ్మించి మోసం చేసింది. గ్రామ సచివాలయం మినహా ఏ శాఖలోనూ ఒక్క ఉద్యోగం భర్తీ చేయలేదు. డీఎస్సీ కోసం ఐదేళ్లుగా ఎదురుచూసినా ఫలితం లేకుండాపోయింది. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ కూటమి అధికారంలోకి వస్తే మెగా డీఎస్సీ తీస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ఇస్తామంటున్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయనే ఆశ కలుగుతున్నది. నా ఓటు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికే వేస్తాను.

- బాకూరు రాఘవేంద్రరాజు, యర్రబొమ్మలు, చింతపల్లి

నిరుద్యోగులకు వైసీపీ అన్యాయం



నిరుద్యోగులకు ప్రభుత్వాలు అండగా ఉండాలి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి. గడిచిన ఎన్నికల్లో ఏటా జాబ్ కేలండర్ ఇస్తామని చెప్పి..వైసీపీ నిరుద్యోగులకు తీరని అన్యాయం చేసింది. గడిచిన ఐదేళ్లలో ఒక్క జాబ్ కేలండర్ కూడా విడుదల చేయలేదు. నోటిఫికేషన్ల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూశాం. ఎన్నికలకు దగ్గరలో నామమాత్రపు పోస్టులతో గ్రూప్ 1, గ్రూప్ 2 నోటిఫికేషన్ విడుదల చేశారు. పోస్టుల భర్తీ విషయంలో ప్రభుత్వాలు చిత్తశుద్ధితో నోటిఫికేషన్లు విడుదల చేయాలి. అప్పుడే నిరుద్యోగ యువతకు మేలు చేకూరుతుంది. ఆ దిశగా ఆలోచించే, ఆచరణ చేస్తాయని భావించే పార్టీకే వచ్చే ఎన్నికల్లో ఓటు వేసి గెలిపిస్తాం.

- కె.గురుమూర్తి, విశాఖపట్నం

నోటిఫికేషన్ కోసం ఐదేళ్లు ఎదురుచూశా



గడిచిన ఎనిమిదేళ్లుగా పోలీస్ శాఖలో ఉద్యోగం కోసం కష్టపడుతున్నాను. ఒకసారి త్రుటిలో అవకాశాన్ని కోల్పోయాను. గడిచిన ఐదేళ్లలో ఒక్కసారైనా నోటిఫికేషన్ రాకపోతుందా..? అని ఆశగా ఎదురు చూశాను. ఎన్నికలకు ఏడాది ముందు నోటిఫికేషన్ ఇచ్చారు. తీరా ఎన్నికల కోడ్, ఇతర కారణాలతో దానిని కూడా పూర్తి చేయలేదు. ఎనిమిదేళ్లపాటు ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రిపరేషన్‌లో ఉండి సమయాన్ని, డబ్బును వృధా చేసుకున్నాను. నెలకు కనీసం ఐదు వేలు చొప్పున ప్రిపరేషన్‌కు ఖర్చు అవుతోంది. గడిచిన ఎనిమిదేళ్లలో ఐదు లక్షల రూపాయలు ఖర్చు తప్ప..కుటుంబానికి నా వల్ల ఉపయోగం లేకుండా పోయింది. ఏ ప్రభుత్వం అయినా ముందుగా నిరుద్యోగుల ఇబ్బందులు పరిష్కరించడంపై దృష్టిసారించాలి. ప్రభుత్వశాఖల్లో ఖాళీలను భర్తీ చేయడానికి ఉన్న ఇబ్బందులు ఏమిటో అర్థం కావడం లేదు. నిరుద్యోగులకు అండగా ఉంటామని చెప్పే ప్రభుత్వాన్ని ఎన్నుకుంటాం.

- ఉమా రామకిరణ్, విశాఖపట్నం

నిరుద్యోగులకు మేలు చేసే వారికే ఓటు



నిరుద్యోగులకు మేలు చేస్తామనే పార్టీలకే ఓటు వేస్తాం. మేనిఫెస్టోలో చేర్చిన ప్రతి అంశాన్ని అధికారంలోకి వచ్చిన తొలిరోజు నుంచే అమలు చేయాలి. నిరుద్యోగులకు మేలు చేసేలా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలి. కానిస్టేబుల్ ఉద్యోగం కోసం గడిచిన ఐదేళ్ల నుంచి ప్రిపేర్ అవుతున్నా. ఏడాదిన్నర కిందట నోటిఫికేషన్ ఇచ్చారు. అది పూర్తి చేయలేదు. ఎప్పుడు పూర్తవుతుందో తెలియడం లేదు. వచ్చే ప్రభుత్వాలు అయినా దీన్ని వెంటనే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలి. నిరుద్యోగులకు ఏ పార్టీ మేలు చేస్తుందే..ఆ పార్టీకే ఓటు వేయాలని నిర్ణయించుకున్నా. మా స్నేహితులంతా అదే మాట అంటున్నారు.

- ఎ.గౌరి నాయుడు, విశాఖపట్నం

అరకులో గెలుపెవరిదో?

- నియోజకవర్గం ఏర్పాటయ్యాక మూడుసార్లు ఎన్నికలు
- తొలిసారి టీడీపీ... ఆ తర్వాత రెండుసార్లు వైసీపీ అభ్యర్థుల విజయం



చెట్టి ఫాల్గుణ



కిడారి సర్వేశ్వరరావు



సివేరి సోమ



పాంగి రాజారావు



మత్స్యలింగం

నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా ఎస్.కోట సెగ్మెంట్ పరిధిలో గల అరకులోయ, అనంతగిరి మండలాలు, పాడేరు నియోజకవర్గ పరిధిలో ఉన్న డుంబ్రిగుడ, హుకుంపేట, ముంచంగిపుట్టు, పెదబయలు మండలాలతో 2008లో అరకులోయ నియోజకవర్గం ఏర్పాటైంది. ఎన్నికల సంఘం తాజాగా విడుదల చేసిన జాబితా ప్రకారం నియోజకవర్గంలో మొత్తం 2,32,337 మంది ఓటర్లు ఉన్నారు.


అరకు అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పాటైనప్పటి నుంచి మూడు దఫాలు ఎన్నికలు జరిగాయి. 2009లో మొదటిసారి జరిగిన ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి సివేరి సోమ 425 ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి వంజంగి కాంతమ్మపై గెలుపొందారు. సోమకు 34,959 ఓట్లు రాగా, కాంతమ్మకు 34,554 వచ్చాయి. 2014 ఎన్నికల్లో టీడీపీ నుంచి తిరిగి సివేరి సోమ పోటీ చేయగా, వైసీపీ తరఫున కిడారి సర్వేశ్వరరావు నిల్చున్నారు. సోమపై సర్వేశ్వరరావు 34,053 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. సర్వేశ్వరరావుకు 63,,700 ఓట్లు రాగా, సివేరి సోమకు 29,647 వచ్చాయి. అయితే రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటైంది. ఈ నేపథ్యంలో మూడేళ్ల అనంతరం కిడారి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. 2019 ఎన్నికల ముందు సర్వేశ్వరరావు, సోమ ఇద్దరూ మావోయిస్టుల చేతుల్లో ప్రాణాలు కోల్పోయారు. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న సర్వేశ్వరరావు కుమారుడు శ్రావణ్‌కుమార్‌కు చంద్రబాబునాయుడు మంత్రి పదవి ఇచ్చారు. అదేవిధంగా 2019 ఎన్నికల్లో టికెట్ ఇచ్చారు. వైసీపీ తరఫున చెట్టి ఫాల్గుణ, ఇండిపెండెంట్‌గా సియ్యారి దొన్నుదొర పోటీ చేశారు. దొన్నుదొరపై ఫాల్గుణ 25,481 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. చెట్టి ఫాల్గుణకు 53,101 ఓట్లు రాగా, దొన్నుదొరకు 27,620 వచ్చాయి. ఎన్నికల అనంతరం దొన్నుదొర తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈసారి దొన్నుదొరనే పార్టీ అభ్యర్థిగా చంద్రబాబునాయుడు ప్రకటించారు. ఆయన ప్రచారం కూడా ప్రారంభించారు. అయితే ఆ తరువాత మారిన సమీకరణల్లో అరకులోయ సీటును తెలుగుదేశం పార్టీ బీజేపీకి ఇవ్వాల్సి వచ్చింది. ప్రస్తుతం కూటమి (తెలుగుదేశం, జనసేన, బీజేపీ) తరఫున పాంగి రాజారావు, వైసీపీ తరఫున మత్స్యలింగం పోటీలో ఉన్నారు. కాంగ్రెస్‌తో సహా పలువురు అభ్యర్థులు పోటీలో ఉన్నా..బీజేపీ, వైసీపీ అభ్యర్థుల మధ్య ప్రధాన పోటీ జరగనున్నది.

● అరకులోయ

డీ లిమిటేషన్ గురించి తెలుసా!

- జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల ఏర్పాటు
- 1952 నుంచి పెరుగుతూ, తగ్గుతూ వస్తున్న సంఖ్య
- ప్రస్తుతం రాష్ట్రంలో 175 నియోజకవర్గాలు

జనాభాకు అనుగుణంగా రాష్ట్రంలో పలు దఫాలు అసెంబ్లీ స్థానాల సంఖ్య పెరుగుతూ, తగ్గుతూ వస్తోంది. 1952, 1955 ఎన్నికల్లో కొన్ని ఉమ్మడి నియోజకవర్గాలుండేవి. వీటిలో ఒక సాధారణ అభ్యర్థి, మరొక రిజర్వుడు అభ్యర్థి ఉండేవారు. ఆ తరువాత ఈ విధానం మారిపోయింది. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలను విభజించాలన్న డీ లిమిటేషన్ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత నియోజకవర్గాల సంఖ్య పెరిగింది. ప్రస్తుతం 175 నియోజకవర్గాలుగా ఉన్న ఆంధ్రప్రదేశ్ వివిధ ఎన్నికల సమయంలో ఏ విధంగా పెరిగిందో తెలిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. 1955లో 245 నియోజకవర్గాలుగా ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తర్వాత ఎన్నికలకు 300 స్థానాలకు చేరింది తర్వాత తగ్గింది. దీనికి కారణం డీ లిమిటేషన్ సిఫార్సులే.



డీ లిమిటేషన్ అంటే...

ఎంతమంది ప్రజలకు ఎంతమంది ప్రజాప్రతినిదులు ఉండాలన్న రాజ్యాంగ నిబంధనల మేరకు డీ లిమిటేషన్ అమల్లోకి వచ్చింది. దేశంలో 1952 నాటికి 494 పార్లమెంటు స్థానాలుండేవి 1962లో 522 పార్లమెంటు, 3,771 అసెంబ్లీ స్థానాలకు పెరిగాయి. 1972లో 543 పార్లమెంటు 3,997 అసెంబ్లీ స్థానాలుండగా ఆ సంఖ్య 2002లో 543 పార్లమెంటు, 4,123 అసెంబ్లీ స్థానాలకు చేరింది. ప్రతి పదేళ్లకు ఒకసారి చేపట్టే జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల సంఖ్య మారుతుంది. 1953లో చంద్రశేఖర అయ్యర్ అనే విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తితో ఈ డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభం కాగా 1973లో జేఎల్ కపూర్ అనే విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తి కేంద్రపాలిత ప్రాంతాలకు కూడా పార్లమెంటు సభ్యులుండాలన్న ప్రతిపాదనలతో సంఖ్య పెరిగింది 2002లో నియమితులైన కులదీప్ సింగ్ అనే విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తి చేసిన సిఫార్సులు 2008 నుంచి అమల్లోకి వచ్చాయి.

రాష్ట్రంలో పెరిగిన అసెంబ్లీ స్థానాలు

1955లో ఆంధ్ర ప్రాంతంలో 140 అసెంబ్లీ స్థానాలు, తెలుగు మాట్లాడే హైదరాబాద్ ప్రాంతంలో 105 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఆ తర్వాత 1962లో జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలో 300 అసెంబ్లీ స్థానాలుండేవి. వాటిలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ 177, సీపీఐ 51, స్వతంత్రపార్టీ 19, సోషలిస్టు పార్టీ 2, ఇండిపెండెంట్లు 51 మంది ఎన్నికయ్యారు. ఆ తర్వాత జరిగిన 1967, 1972 ఎన్నికల్లో ఎమ్మెల్యేల సంఖ్య 287కి పరిమితమయింది. 1967లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ 165, స్వతంత్రపార్టీ29, సీపీఐ 11, సీపీఎం 9 భారతీయ జనసంఘ్ 3, ఇండిపెండెంట్లు 68 మంది, సంయుక్త సోషలిస్టు పార్టీ, రిపబ్లికన్‌పార్టీ ఆఫ్ ఇండియా చెరో స్థానాన్ని గెలుచుకున్నాయి. 1972 ఎన్నికల్లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ 219, సీపీఐ 7, స్వతంత్రపార్టీ 2, సీపీఎం ఒకటి, సంపూర్ణ తెలంగాణాప్రజాసమితి ఒకటి, స్వతంత్రులు 57 మంది ఎన్నికయ్యారు. 1978లో ఈ స్థానాలు 294కి చేరాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్(ఐ) 175, జనతా 60, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ 30, సీపీఐ 6, సీపీఎం 8, ఇండిపెండెంట్లు 15 మంది ఎన్నికయ్యారు. 2014లో తెలంగాణ ఏర్పడే వరకు ఈ సంఖ్యలో మార్పు రాలేదు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ స్థానాల సంఖ్య 175గా ఉంది.

- భీమునిపట్నం రూరల్

సర్పంచ్ స్థాయి నుంచి ఎమ్మెల్యేగా ఎదిగిన పైలా

- పరవాడ నుంచి రెండుసార్లు ఎన్నిక



పైలా అప్పలనాయుడు (ఫైల్ ఫొటో)

సర్పంచ్ నుంచి ఎమ్మెల్యే స్థాయికి ఎదిగారు పరవాడ గ్రామానికి చెందిన పైలా అప్పలనాయుడు (నాయుడుబాబు). రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన ఆయన 1965 నుంచి 1982 వరకూ పరవాడ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టీడీపీ ఆవిర్భావం అనంతరం ఆ పార్టీలో చేరారు. 1983 ఎన్నికల్లో పరవాడ నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీకి చెందిన భాట్టం శ్రీరామ్మూర్తిపై విజయం సాధించారు. అలాగే 1985 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కోన ఆదినారాయణ రామయ్యనాయుడుపై 13,518 ఓట్ల మెజారిటీతో పైలా అప్పలనాయుడు రెండోసారి విజయం సాధించారు. నియోజకవర్గ చరిత్రలో సర్పంచ్ స్థాయి నుంచి ఎదిగి రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన వ్యక్తిగా అప్పలనాయుడు రికార్డు సృష్టించారు. ఆయన 2004 డిసెంబరు 10న కన్నుమూశారు. ఆయన సతీమణి విజయలక్ష్మి పరవాడ ఎంపీపీగా పనిచేశారు.

● పరవాడ



ప్రచారంలో రిక్షాల కూటమి!

కూటమి అభ్యర్థులు ప్రచారంలో కొత్త పుంతలు తొక్కుతున్నారు. రిక్షాలపై అభ్యర్థుల చిత్రాలు, వారి గుర్తులతో ప్రచారం చేస్తున్నారు. ఎల్‌ఐసీ బిల్డింగ్ సమీపంలో ప్రచారానికి వరుసగా వెళ్తున్న రిక్షాలివి.

- విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి

ఓటరు మాట

సంక్షేమ పథకాలతో నష్టమే



రాష్ట్రానికి పెట్టుబడులు వస్తే సంపద పెరగడంతో పాటు, యువతకు ఉపాధి లభిస్తుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయి కంపెనీలు, భారీ పరిశ్రమలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. దీనివల్ల రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. తలసరి ఆదాయం పెరుగుతుంది. సంక్షేమపథకాలే పరిపాలన కాకూడదు. పెట్టుబడులు ఆకర్షించే సమర్థత కలిగిన నాయకుడ్ని ముఖ్యమంత్రిని చేయాలి. సమర్థులైన అభ్యర్థులను ఎన్నుకుందాం.

- అనంతకుమార్, మాధవధార

సంపద సృష్టించే వారే నాయకులు



ప్రజాధనాన్ని అనవసరంగా ఖర్చుచేసి, పథకాలకు అప్పులు చేసి, ఆ భారాన్ని పన్నుల రూపంలో ప్రజల మీదే వేసే నేతలను తరిమికొట్టాలి. సంపద సృష్టించి, పరిశ్రమలు, ఉపాధికి ప్రాధాన్యమిచ్చే నాయకుడు పాలకుడు కావాలి. తాయిలాలు, ప్రలోభాలకు లొంగి ఓట్లు వేస్తే భవిష్యత్తు తరాలకు అన్యాయం జరుగుతుంది. భరోసా కల్పించగలిగే నేతలను చట్టసభలకు పంపాలి. - టీఎన్ కృష్ణమోహన్, చినముషిడివాడ

ప్రణాళికలున్న నేతలు అవసరం



ప్రజలకు సంక్షేమం అందిస్తూనే రాష్ట్రాభివృద్ధి కోసం పనిచేయాలి. ఆర్థిక వ్యవస్థను పరిపుష్టి చేయగలిగే ప్రణాళికలు కలిగిన వారు పాలకులైతేనే ప్రజలకు మేలు. యువతరానికి మార్గదర్శకంగా ఉండే వారిని ఎన్నుకుంటే సమాజం సవ్యదిశలో సాగుతుంది. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా ముందుకు నడిపించగల అనుభవం, సామర్థ్యం కలిగిన నేతలకు ఓటు వేస్తేనే మంచి జరుగుతుంది.

- దేవర రాజారావు, చోడవరం

రవాణా రంగంలోని వారికి పోస్టల్ బ్యాలెట్ ఇవ్వాలి



రవాణా రంగంలో పనిచేస్తూ దేశవ్యాప్తంగా తిరుగుతున్న వాహనాల డ్రైవర్లు, సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే అవకాశం కల్పించాలి. పోలింగ్ నాటికి వీరంతా ఎక్కడ ఉంటారో తెలియని పరిస్థితి. తమ నియోజకవర్గంలో ఓటువేసే అవకాశం ఉండదు. ఇలాంటి వారంతా ఓటు వేయలేకపోతున్నారు. నియోజకవర్గానికి చెందిన అభ్యర్థిని ఎన్నుకునేందుకు అవకాశం లేకపోతున్నది. ఇలాంటి వారందరికీ పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని కల్పించాలి.

- శ్రీనివాసరాజు, భీమిలి

మీరూ పంపించండి

ఎన్నికల వేడి మొదలయ్యింది. పార్టీలు, అభ్యర్థులు సమరాంగణానికి సిద్ధమవుతున్నారు. ఎటువంటి వారు అధికారంలోకి రావాలని మీరు కోరుకుంటున్నారు? పాలకులు ఎలా ఉండాలనుకుంటున్నారు?, ఏం చేయాలని కోరుకుంటున్నారు? ...అభిప్రాయం ఏదైనా మీ మనసులో మాట మాతో పంచుకోండి. దాన్ని 'ఆంధ్రజ్యోతి' పాఠకుల ముందుంచుతాం. ఇంకెందుకు ఆలస్యం మీ అభిప్రాయాన్ని, ఫోటోతో సహా ఈ నంబరుకు వాట్సాప్ చేయండి.

వాట్సాప్ నంబర్ ... 9848212243